# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 13-11-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 282 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### ట్రంప్ పాలన వద్దా.. స్కిప్ కొట్టేయండి

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే.ఈక్రమంలో విల్లా వై రెసిడెన్స్అనే క్రూయిజ్ కంపెనీ ఓ వినూత్నమైన టూర్ ప్యాకేజీ ని ప్రవేశపెట్టింది. అందులోభాగంగా నాలుగేళ్ల పాటు సముద్రంలో ఉండే అవకాశాన్ని కల్పిస్తుంది. ఫలానా వారు గెలిస్తే దేశం విడిచి దృష్టిలోపెట్టుకొని ఈ ప్యాకేజీ తీసుకొచ్చినట్లు కంపెనీ సీఈఓ తెలిపారు

### పాక్ పంజాబ్‌పై కాలుష్యం పంజా..

పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్సులో కాలుష్యం తీవ్ర ప్రభావం చూపిస్తోంది. దీంతో లక్షల మంది అనారోగ్యం బారిన పడుతున్నారు.ఇలా గడిచిన నెల రోజుల్లోనే దాదాపు 18లక్షల మంది ఆసుపత్రుల బాట పట్టినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. కాలుష్య స్థాయిలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో మరో ఐదు రోజులపాటు పాఠశాలలు మూసివేయాలని అధికారులు ఆదేశించారు.



## తొలిరోజే 45 కేసుల విచారణ...

**- 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణం**

**- సీజేఐగా ప్రమాణం చేస్తున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా**

దిల్లీ,నవంబర్12,(నిజం చెపుతాం): భారతదేశ 51వ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ సంజీవ్ ఖన్నాతో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సోమవారం ప్రమాణం చేయించారు.రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఆ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, సీజేఐగా పదవీ విరమణ చేసిన జస్టిస్ డి.వై.చంద్రచూడ్, పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. జస్టిస్ చంద్రచూడ్ పదవీకాలం ఆదివారంతో ముగిసింది. 2025 మే 13 వరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా సీజేఐగా కొనసాగనున్నారు. 2019 జనవరి నుంచి ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీజేఐని ప్రధాని మోదీ సహా పలువురు అభినందించారు. ఆయన భుజస్కంధాలపై ఎంతో భారం ఉంటుందని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే పేర్కొన్నారు.న్యాయవాదుల స్వాగతం నడుమ మధ్యాహ్నం సీజేఐ కోర్టు గదిలోకి వచ్చిన జస్టిస్ సంజీవ్ ఖన్నా 45 కేసులలో వాదనలు ఆలకించారు. ప్రజల్ని మోసగించలేరని ఒక కేసులో పశ్చిమబెంగాల్ ప్రభుత్వ స్పందనపై ఆయన వ్యాఖ్యానించారు. ఆ అప్పీలును కొట్టివేశారు. ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, విశ్రాంత సీజేఐ జస్టిస్ ఎన్.వి.రమణ హాజరయ్యారు.

## ఆ విషయంలో ప్రతిపక్షాలు

# పీహెచ్‌డీ చేశాయి

**● అభివృద్ధిని అడ్డుకోవడంలో వారు పీహెచ్‌డీ చేశారు**

**● చంద్రాపుర్‌లో నిర్వహించిన సభలో పాల్గొన్న ప్రధాని ఈ వ్యాఖ్యలు**

**● ఆదివాసీ కమ్యూనిటీని విచ్ఛిన్నం చేయాలని ఆ పార్టీ కోరుకుంటోంది- ప్రధాని నరేంద్ర మోదీ**



ముంబయి:,నవంబర్12,(నిజం చెపుతాం) ప్రతిపక్షాలపై ప్రధాని నరేంద్రమోదీ మరోసారి విరుచుకుపడ్డారు. అభివృద్ధిని అడ్డుకోవడంలో వారు పీహెచ్‌డీ చేశారంటూ దుయ్యబట్టారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ..చంద్రాపుర్‌లో నిర్వహించిన సభలో పాల్గొన్న ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.భాజపా,శివసేన, ఎన్‌సీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో మహారాష్ట్ర గత రెండున్నరేళ్లలో డబుల్ స్పీడ్‌తో అభివృద్ధి చెందిందన్నారు. అయితే.. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. "రెండున్నర ఏళ్లలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందడాన్ని ప్రజలంతా చూశారు. అత్యధిక విదేశీ పెట్టుబడులున్న రాష్ట్రం మహారాష్ట్ర. ఈ గడ్డపై 12 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. 100 రైల్వేస్టేషన్లను ఆధునికీకరించాం. నూతన విమానాశ్రయాలు కూడా అందుబాటులోకి వచ్చాయి" అని పేర్కొన్నారు."ఈ అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ విషయంలో కాంగ్రెస్ డబుల్ పీహెడీ చేసింది. ఆదివాసీ కమ్యూనిటీని విచ్ఛిన్నం చేయాలని ఆ పార్టీ కోరుకుంటోంది. మీ ఐక్యతను నాశనం చేయాలని యత్నిస్తోంది. కాంగ్రెస్ యువరాజు (రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ) విదేశాల్లోనూ ఇదే విషయం చెబుతున్నారు. హస్తం పార్టీ కుట్రను భగ్నం చేసేందుకు మనమంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది" అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.కాగా.. రాష్ట్రంలో మరోసారి అధికారం సాధించేందుకు మహాయుతి కూటమి తీవ్రంగా యత్నిస్తుండగా..గెలిచేందుకు మహా వికాస్ అఘాడీ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. 288 మంది శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు.



## నా పోటీ ఆంధ్రప్రదేశ్‌తో కాదు...

**- న్యూయార్క్, సియోల్ సిటీలతో పోటీ అన్న సీఎం**

**- 'నార్త్ సౌత్' కాదు... 'సౌత్ నార్త్' ఎందుకు అనడం లేదన్న రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,నవంబర్12,(నిజం చెపుతాం) తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి విషయంలో తాను పోటీపడేది పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గుజరాత్‌లతో కాదని, న్యూయార్క్ సిటీ, సియోల్ వంటి నగరాలతోనే పోటీ అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ఇంటర్వ్యూలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ పడేలా ముందుకు సాగుతున్నామన్నారు.బెంగళూరు, ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై నగరాలతో పోటీ పడితే మజా ఉండనే ఉండదన్నారు. ప్రస్తుతం ప్రపంచం కుగ్రామంగా మారిపోయిందని, కాబట్టి ప్రపంచ నగరాలతో పోటీ పడాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో అదానీ పెట్టుబడులు పెడితే... అభివృద్ధి చేస్తే తమకు అభ్యంతరం లేదన్నారు. ఇతరుల చేతుల్లో ఉన్న వాటిని లాక్కొని అదానీకి ఇవ్వాలని తమకు లేదన్నారు. అదే బీజేపీకి, కాంగ్రెస్‌కు ఉన్న తేడా అన్నారు.ఎన్నికలకు ముందు సోనియా గాంధీ ఆరు గ్యారెంటీలు ఇచ్చారని, వాటిని క్రమంగా అమలు చేస్తున్నామన్నారు. తాను ఏడో గ్యారెంటీగా డెమోక్రసీని తిరిగి తెస్తానని ప్రజలకు హామీ ఇచ్చానన్నారు.అందుకే కేసీఆర్ మూసేసిన ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌ను తాను తెరిచానన్నారు.

## ఇసుక అక్రమాలను...

# అడ్డుకునే వారేరి?

- సీ కత్తిగూడెం కేంద్రంగా జీరో ఇసుక దందా
- నిబంధనలకు విరుద్ధంగా ఇరిగేషన్ శాఖ డంపింగ్ అనుమతులు
- పట్టించుకోని మైనింగ్ టిజిఎండీసీ శాఖ
- ఆదివాసీలకు ఉపాధి కల్పించాలి:ఇర్ప రాజు,ఆదివాసీ హక్కుల పరిరక్షణ సమితి నాయకులు



చర్ల నవంబర్ 12(నిజం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఇసుక అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందనే చెప్పాలి.సి కత్తిగూడెం కేంద్రంగాడీ సిల్టింట్ పేరిట ఇసుక తవ్వకాలను చేపడుతూ ఇష్టారాజ్యంగా ఇసుకను తోడుతూ కోట్లు కూడబెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇందులో భాగంగానే జీరో ఇసుక దందాకు తెరలేపి యథేచ్ఛగా సాగిస్తున్నారు.రూ.కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులకు ఎటువంటి చలనం లేదనే చెప్పాలి.... రైజింగ్ కాంట్రాక్టర్ ఇసుక అక్రమాలకు అటు టీజీఎండీసీ అధికారులు మైనింగ్ అధికారులు సంయుక్తంగా సహకారం అందిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి....

మిగతా 2వ పేజిలో..

## ప్రియాంక గాంధీపై ఈసీకి ఫిర్యాదు చేసిన ఎల్‌డీఎఫ్

**- మతపరమైన ప్రదేశాలను దుర్వినియోగం చేశారని ఫిర్యాదు**

**- ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఈసీకి సమర్పించిన ఎల్‌డీఎఫ్**



వయనాడ్,నవంబర్12,(నిజం చెపుతాం) వయనాడ్ కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంకగాంధీ వాద్రాపై ఎల్‌డీఎఫ్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. వయనాడ్ లోక్ సభ ఎన్నికల ప్రచారం సమయంలో ఆమె మతపరమైన ప్రదేశాలను దుర్వినియోగం చేశారని ఎల్‌డీఎఫ్ ఫిర్యాదు చేసింది. తద్వారా కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆరోపించింది.వయనాడ్ లోక్ సభ నియోజకవర్గ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా నవంబర్ 10న ప్రియాంకాగాంధీ ఓ చర్చిలో ప్రార్థనలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలను ఎల్‌డీఎఫ్ ఎన్నికల కమిషన్‌కు సమర్పించింది. ఆ ఫొటోలు, వీడియోల్లో ప్రియాంకాగాంధీతో పాటు ఎమ్మెల్యే, కేరళ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధిఖీ, వయనాడ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎన్డీ అప్పచన్ ఉన్నారు.

## తెలంగాణకు కాంగ్రెస్ అతిపెద్ద

# మేకల వ్యాపారిని అందించింది

**ఎమ్మెల్యేలను మేకలు, గొర్రెలను కొంటున్నట్లు కొంటున్నారని విమర్శ**



- ఆయారాం... గయారాం సంస్కృతిని ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ అని మండిపాటు
- ఖర్గే తెలంగాణకు వచ్చి మేకల వ్యాపారం ఎంత బాగా నడుస్తుందో చూడాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


హైదరాబాద్,నవంబర్12,(నిజం చెపుతాం) ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఓసారి తెలంగాణకు వచ్చి... ఇక్కడ మేకల వ్యాపారం ఎంత బాగా నడుస్తుందో చూస్తే ఆశ్చర్యపోతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. అతిపెద్ద మేకల వ్యాపారిని అందించినందుకు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యంగ్యం ప్రదర్శించారు. ఎమ్మెల్యేలను మేకలు, గొర్రెలను కొన్నట్లు కొంటున్నారని విమర్శించారు.ఇటీవల మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఖర్గే మాట్లాడుతూ... ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చేందుకు ఎమ్మెల్యేలను మేకలను కొంటున్నట్లుగా కొంటున్నారని మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. ఢిల్లీలో జాతీయ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ అతిపెద్ద మేకల కొనుగోలు మార్కెట్‌ను తెరిచిందని ఎద్దేవా చేశారు.మీ ముఖ్యమంత్రి మా (బీఆర్ఎస్) ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి మరీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుతున్నారని విమర్శించారు. తెలంగాణ మేకల మార్కెట్‌కు తాను ఖర్గేను స్వాగతిస్తున్నానన్నారు. ఇప్పటికే తమ పార్టీకి చెందిన 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారన్నారు. ఖర్గే గారు, దేశంలోనే అతిపెద్ద మేకల కొనుగోలు మార్కెట్ కాంగ్రెస్‌దే అన్నారు. అసలు ఆయారాం... గయారాం సంస్కృతిని ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ అని ఆరోపించారు.తమ పార్టీ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో వారికి కూడా తెలియని దయనీయ పరిస్థితిలో ఉన్నారన్నారు. వారిని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో నిలబెట్టి ఫిరాయింపులపై అడగాలని ఖర్గేను డిమాండ్ చేశారు.

## ఏపీలో 65 వేల కోట్ల పెట్టుబడితో 500

## అత్యాధునిక బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు

**- 65 వేల కోట్ల పెట్టుబడులకు రిలయన్స్ సంతకం..**

**- సీఎం చంద్రబాబు సమక్షంలో సంస్థ ప్రతినిధులు ఒప్పందంపై సంతకాలు**



అమరావతి,నవంబర్12,(నిజం చెపుతాం) ఏపీలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పెట్టుబడుల కోసం చేస్తున్న ప్రయత్నాలు ఒక్కొక్కటిగా ఫలిస్తున్నాయి.ఇందులో భాగంగా రాష్ట్రంలో ఏకంగా 65 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు దేశంలోనే అతిపెద్ద సంస్థ రిలయన్స్ గ్రూప్ ముందుకొచ్చింది.ఈ మేరకు ఇవాళ సీఎం చంద్రబాబు సమక్షంలో సంస్థ ప్రతినిధులు ఒప్పందంపై సంతకాలు కూడా చేశారు. దీంతో త్వరలోనే ఈ పెట్టుబడులు అమల్లోకి రానున్నాయి.ఏపీలో 65 వేల కోట్ల పెట్టుబడితో 500 అత్యాధునిక బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు రిలయన్స్ ఎనర్జీ ముందుకొచ్చింది. ఈ మేరకు పరిశ్రమల శాఖతో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఒప్పందం చేసుకుంది. దీంతో ఏపీలో 2.5 లక్షల మందికి ఉపాధి లభించనుంది. 8 జిల్లాల్లో 500 బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని రిలయన్స్ ప్రకటించింది. రెండేళ్లలో బయోగ్యాస్ ప్లాంట్ల నిర్మాణం పూర్తవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ప్రభుత్వం తరపున రిలయన్స్ ఎనర్జీకి అన్ని రకాల సహకారం అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి ఇవాళ చాలా ముఖ్యమైన రోజన్నారు. రైతులకు రూ.30 వేలు చొప్పున ఇచ్చేలా పాలసీ ఉంటుందని తెలిపారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 50 వేల ఉద్యోగాలు దీని వల్ల లభిస్తాయన్నారు. ఏపి ది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అయితే రిలయన్స్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చేయాలని కోరారు. 25 సంవత్సరాల్లో 57వేల 650 కోట్ల బెనిఫిట్ వస్తుందని చంద్రబాబు తెలిపారు. 500ప్లాంట్ లు పూర్తిచేస్తే రిన్యూవబుల్ ప్యూయల్ 9 లక్షల 35వేల ఎల్ సి బిలకు రిప్లేస్ మెంట్ వస్తుందని వెల్లడించారు.

## వైద్య విద్యార్థినికి ఎన్నారై ఆంగోతు రాజశేఖర్ 20 వేలు అందజేత



తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 12 నిజం చెపుతాం తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన వైద్య విద్యార్థిని శిగ గౌతమికి యూఎస్ఏ ఎన్నారై ఆంగోతు రాజశేఖర్ మంగళవారం ఆర్థిక చేయూత అందించారు. ఈ మేరకు ఆంగోతు రాజశేఖర్ తల్లిదండ్రులు సీతారాం, మాంగాని చేతుల మీదుగా విద్యార్థిని శిగ గౌతమికి ప్రస్తుత అవసరాల నిమిత్తం రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆంగోతు నరేష్, రవీందర్, ఈరోజీ, రవి, బాలకృష్ణ , గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న రెవెన్యూ అధికారులు

**- వికరాబాద్ కలెక్టర్ పై దాడి చేయడం అమానుషం**
**- తాసీల్దార్ సైదులు**



నేరేడుచర్ల నవంబర్ 12( నిజం చెపుతాం న్యూస్):వికరాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలంలోని లగచర్ల గ్రామానికి సర్వే కోసం వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్తో పాటు ఇతర అధికారులపైన దాడి చేయడం అమానుషం అని నేరేడుచర్ల తాసీల్దార్ సురగి సైదులు అన్నారు. మంగళవారం దాడిని నిరసిస్తూ స్థానికి తాసీల్దార్ కార్యాలయ సిబ్బందితో కలిసి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడి చేసిన వారిని గుర్తించి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ మౌనిక, ఆరఐ నర్సయ్య, సీనియర్ అసిస్టెంట్ చంద్రమ్మ, జూనియర్ అసిస్టెంట్ అబ్బాస్, తాసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీహెచ్ఎస్కు కలర్ టీవిని బహుకరిస్తున్న పూర్వ విద్యార్థులు

**- పాఠశాలకు కలర్ టీవి బహుకరించిన పూర్వ విద్యార్థులు**



నేరేడుచర్లనవంబర్ 12( నిజం చేపుతాం న్యూస్):నేరేడుచర్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2019-20 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం పాఠశాలలోని విద్యార్థుల డిజిటల్ బోధనకు ఉపయోగపడే విధంగా రూ.10వేల విలువగల కలర్ టీవీని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధుకు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సైదులు, నాగరాజు, వెంకన్న, దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు వీరబాబు, రషీద్ ఖాన్, జానకిరాములు, -వెంకటేశ్వరరావు, నరసింహారావు, బానుమతి, జానయ్య, వెంకటరెడ్డి, శ్రీనివాసరావు, విజయలక్ష్మి, సరస్వతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సర్వేకు సహకరించాలి- 25వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సులువ చంద్ర శేఖర్



హుజూర్ నగర్ నవంబర్ 12 నిజం చెపుతాం రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు సీతారాం నగర్ 25వ వార్డులో జరుగుతున్న కుల గణన సర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు 25వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సులువ.చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఎటువంటి అపనమ్మకాలు పెట్టుకోకుండా సహకరించాలని , ప్రజల్లో చైతన్యం కలిగించారు,అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు కులగణన చేపడుతున్నామని, ఈ కులగణన దేశానికే రోల్ మోడల్ గా నిలవనున్నదని, ప్రతిపక్షాలు అడ్డుపడకుండా సహకరించాలని, ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడిన కులాల అభివృద్ధి కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన సర్వేను మొదలుపెట్టిందని, సర్వే విషయంలో ఎటువంటి అపోహలకు తావివ్వకుండా, ప్రజలు నిజాలు నిర్భయంగా తెలియజేయాలని, సర్వే ఎటువంటి కుటుంబాలకు సంబంధించిన ఏ విషయాలను కూడా ఇతరులకు బహిర్గతం చేయమని, చాలా పకడ్బందీగా సర్వే నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరూ సర్వేలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కులగణన అధికారులు బండ్ల.అన్నపూర్ణ, మేరి లక్ష్మయ్య, రాయిరాల నాగరాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్స్ వెంకన్న, తోటఉపేందర్ దగ్గుబాటి రమేష్ , కాలనీ వాసులు జక్కుల వెంకట్రావు,కటారి వెంకన్న,పండగ బాలకృష్ణ,చక్రాల బోస్,కటారి నాగ రాజు,సోమనబోయిన శంభు లింగం తదితరులు పాల్గొన్నారు

# ఇసుక అక్రమాలను అడ్డుకునే వారేరి?

మొదటిపేజీ తరువాయి..

### ఆదివాసీల ఉపాధికి ఎసరు...



దాదాపు 9 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక ర్యాంప్ లో ఆదివాసీ ప్రజల ఉపాధికి ఎసరు పెట్టినట్లు తెలుస్తోంది.సొసైటి నిబంధనల ప్రకారం స్థానిక ఆదివాసీ ప్రజలకు ర్యాంపులో ఉపాధి కల్పించాలని పేర్కొన్నప్పటికి అవి పట్టించుకునే నాథుడే లేడనే ఆరోపణలు వినివస్తున్నాయి. ఇందుకు కారణంగానే ఆదివాసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 1/70చట్టాలను పాతరేసిన సదరు రైజింగ్ కాంట్రాక్టర్ రాంపుల్లో సైతం ఆదివాసీలకు ఉపాధిని దూరం చేసి వారి పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అడిగితే ఎమ్మెల్యేలు మంత్రులు తమ చేతుల్లో ఉన్నారని ఏం చేసుకుంటారో చేసుకోండి అని రీతిలో వ్యవహరిస్తున్న సదరు రైజింగ్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేస్తున్నారు...

### ఇసుక అక్రమాలకు సహకరిస్తున్న ఇరిగేషన్ శాఖ?...

సీ కత్తిగూడెం కేంద్రంగా సాగుతున్న డీ సిల్టింట్ పేరిట నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఇసుక ర్యాంప్ అక్రమాల్లో ఇరిగేషన్ అధికారులు సహకారం అందిస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి... ఇందుకు సాక్ష్యం ప్రభుత్వం కొనుగోలు చేసిన భూముల్లో ఇసుక రాశు



లనే చెప్పాలి సీతమ్మ సాగర్ ప్రాజెక్టు సంబంధించిన కరకట్ట నిర్మాణంలో భాగంగా ముంపుకు గురి అయ్యే భూములను పరిహారం చెల్లించాలి ప్రభుత్వం కొనుగోలు చేసింది..ఈ భూములు ప్రస్తుతం ఇరిగేషన్ శాఖ అధీనంలో ఉన్నట్లు తెలుస్తోంది... అయితే సదరు రైజింగ్ కాంట్రాక్టర్ ప్రస్తుతం ఆ భూముల్లో పాగా వేశాడు... ఎంచక్కా టిప్పర్లను వినియోగిస్తు ఇసుక తోలకాల రాకపోకలు డంపింగ్ వంటి కార్యక్రమాలు సాగిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

### కనిపించని పోలీసు తనిఖీలు...

జీరో ఇసుక దందాలపై జిల్లా పోలీసులు పకడ్బందీగా వ్యవహరిస్తున్నప్పటికీ స్థానిక పోలీసులు మాత్రం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.. ఇదే అదునుగా భావించిన రైసింగ్ కాంట్రాక్టర్లు చర్ల మండల కేంద్రంగా పెద్ద ఎత్తున జీరో దందాకు తరలిపోయినట్లు తెలుస్తుంది.. ఒకవైపు జీరో దందాలకు చెక్ పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ అవి మాత్రం చర్లలో అమలు కావడం లేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.ఇప్పటికైనా జీవ దందాపై ప్రత్యేక దృష్టిసారించి అక్రమాలకు చెక్ పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. సొసైటీ ఇసుక ర్యాంప్ ల్లో పెత్తనం చెలాయిస్తున్న గిరిజనేతరులపై చర్యలు తీసుకోవాలి :ఇర్ప రాజు, ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్.సొసైటీ ఇసుక ర్యాంప్ ల్లో పెత్తనం చెలాయిస్తున్న గిరిజనేతరులపై చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేశారు.ఏజెన్సీలోని ఆదివాసీ ప్రజల అభివృద్ధికై ఇసుక ర్యాంప్ లు మంజూరు అవుతున్నప్పటికి వాటిని గిరిజనేతరులకు ఉపయోగపడుతున్నాయి తప్ప సామాన్యులకు ఎటువంటి ఉపయోగం లేదని స్పష్టం చేశారు... తక్షణమే గిరిజన సొసైటీ లో పెత్తనం చెలాయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు

## మండల రైతు సోదరులు కంపెనీవిత్తనాలు మాత్రమే కొనగలరు

**- మండల వ్యవసాయ అధికారి జావిద్.**
**- సీడ్ లైసెన్స్ ఉన్న షాపులు మాత్రమే విత్తనాలు తీసుకోగలరు.**



నేరేడుచర్ల నవంబర్ 12 (నిజం చెపుతాం న్యూస్):రైతులు తప్పనిసరిగా సీడ్ లైసెన్సు గల షాపులో మాత్రమే విత్తనాలు తీసుకోగలరు సీడ్ లైసెన్సు గల షాపులలో కంపెనీ విత్తనాలను మాత్రమే తీసుకోగలరు మీకు ఇచ్చే బిల్లులో ఆ విత్తన కంపెనీ ప్యాకెట్ కు సంబంధించిన లాట్ నెంబర్ మిగతా వివరాలు అన్నీ కూడా రాసేటట్లు సరి చూసుకోగలరు. బిల్లు లేకుండా ఎవరు కూడా విత్తనాలని కొనవద్దు ఒకవేళ అలా ఎవరైనా అమ్మినట్లు మీ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే మండల వ్యవసాయ అధికారి గారికి సమాచారం ఇవ్వగలరులూజు సీడ్ ని దయచేసి రైతు మిత్రులు ఎవరు కూడా కొనవద్దు. బిల్లు లేకుండా కొనుక్కున్నట్లయితే భవిష్యత్తులో ఒకవేళ ఆ విత్తనం ఏదైనా సమస్య వచ్చినట్లయితే ఫిర్యాదు చేసే అవకాశం ఉండదు. అటువంటి వారి మీద చట్ట పరంగా చర్యలు తీసుకోవడం కుదరదు సీడ్ లైసెన్స్ గల షాపులో విత్తనాలు తీసుకున్న తర్వాత ఆ విత్తనానికి సంబంధించి ఏమైనా సమస్య ఉన్నట్లయితే మండల వ్యవసాయ అధికారి గారికి తెలియపరచాలి మరియు కొన్న బిల్లు పంట అమ్మేవరకు జాగ్రత్తగా ఉంచుకోగలరునకిలీ విత్తనాలను ఎవరు కొనవద్దు మోసపోవద్దు మరియు ఎవరైనా నకిలీ విత్తనాలను అమ్ముతున్నట్లు తెలిసినట్లయితే వెంటనే ఫిర్యాదు చేయగలరువిత్తనాలు తీసుకున్న తర్వాత ఆ విత్తనాలను మొక్క కట్టి మొలక శాతం చూసుకున్న తర్వాత మాత్రమే నారు పోసుకగలరు కొన్ని రకాల కంపెనీలు కావేరి విత్తనాలు ఇంటి రకం జెర్మినేషన్ రాలేదు ఈరోజు ఆ విత్తనాల్ని షాపులో నుంచి కంపెనీకి తరలించారు చింటూ రకం మొలక రాకపోవటంతో రైతులు ఆందోళన చెందారు వ్యవసాయ అధికారి స్పందించిసీడ్ లైసెన్స్ లేని షాపులలో విత్తనాలు అమ్మిన నకిలీ విత్తనాలపై గడ్డి పల్లి సీడ్ ప్రాసెసింగ్ చేసి నేరేడుచర్ల సీడ్ షాపులలో అమ్మిన డీలర్లపై కఠిన చర్యలు తీసుకోబడుతుందని లైసెన్స్ లేని ఫర్టిలైజర్ షాప్ గోదాంలో భారీగా కంపెనీ విత్తనాలు దింపి నిర్వహించి కొరతా సృష్టించిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు

## అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆరవ రోజు అన్నదాన కార్యక్రమం





కోదాడ, నవంబర్ 12 (నిజం చెపుతాం) కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆరవ రోజు అన్నదాన కార్యక్రమాన్ని ఉప్పల అశోక్ కుమార్ ధర్మపత్ని శ్రీవిద్య కుమార్తె సంయుక్త తల్లి చంద్రకళ , నాదెల శ్రీనివాసరావు దంపతులు, వంకాయల హేమంత్ కుమార్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.సుమారు 650 మంది అయ్యప్ప స్వాములు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్తీక మాసం సందర్భంగా దేవాలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేకమైన అభిషేకాలు నిర్వహిస్తున్నారు. అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉన్న శివాలయంలో ప్రతిరోజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శివలింగాన్ని రోజుకో ఆకారంలో అలంకరిస్తున్నారు. వి ఎన్ ఆర్ డైరీ నకిరేకల్ వారు ప్రతిరోజు స్వాములకు పెరుగు దానం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో రేపాల ప్రసాద్ రావు, చల్లా రామ్మూర్తి, బొలిశెట్టి కృష్ణయ్య, దంతాల నాగయ్య, సురభి నరసయ్య, తిరుపతయ్య స్వామి,లక్ష్మీనారాయణ, సోమేశ్వరరావు,సుబ్బిశెట్టి స్వామి,ఓరుగంటి శ్రీను, గడియారం శ్రీను స్వామి, సత్యం స్వామి, రామనాథ స్వామి, సైదులు స్వామి, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు మండల శాఖ ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ పుస్తకాల బహు కరణ




నేరేడుచర్ల నవంబర్ 12( నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు మండలంలో నూతనంగా ఉపాధ్యాయులుగా నియామకం అయిన నలుగురు ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి పి సత్యనారాయణ రెడ్డి కాంప్లెక్స్ హెడ్మాస్టర్స్ బట్టు మధు లింగం శ్రీనివాసరావు చేతుల మీదుగా ఉపాధ్యాయులకు పి ఆర్ టి యు మండల శాఖ మండల శాఖ అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన బహుకరణ జరిగినది ఈ కార్యక్రమంలో ఎంఈఓ పి సత్యనారాయణ రెడ్డి పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు వై సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఉపాధ్యావృత్తి నీ చేపట్టిన నలుగురు ఉపాధ్యాయులు మీ ఉపాధ్యాయ వృత్తిలో ఆయా పాఠశాలలో విద్యార్థులకు మంచి గుణాత్మక విద్యను మరియు మంచి క్రమశిక్షణను ప్రభుత్వ పాఠశాలలకు వచ్చు పేద పిల్లలకు మంచి నైపుణ్యాలను పెంపొందించాలని కోరారు ఈ సర్వీస్ పుస్తకాలను రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు కట్టా శ్రీనివాస్ రెడ్డి బహూకరణ చేశారుఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మాతంగి సైదులు మాజీ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు మామిల్ల శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ దీప్లా నాయక్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చందమల్ల వెంకన్న జిల్లా ఉపాధ్యక్షులు కీసర ప్రసాద్ మండల సీనియర్ నాయకులు మూలగుండ్ల వెంకటరెడ్డి ఎం ఎల్ ఎఫ్ ఎల్ సోమవారం హెచ్ఎం లక్ష్మయ్య బాలు రిటైర్డ్ టీచర్ వీరారెడ్డి ఎంఆర్సి స్టాఫ్ ప్రతాప్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి



**- కార్తీక మాసం ఆధ్యాత్మికతకు ప్రతీక-**
**-శివుని అనుగ్రహంతో కోదాడ పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలి-**
**- కార్తీక మాస ఏకాదశి సందర్భంగా కోదాడ అయ్యప్ప స్వామి ఆలయంలోని శివాలయంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్నేని బాబు ప్రత్యేక పూజలు-**

కోదాడ, నవంబర్ 12 (నిజం చెపుతాం)ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఆరోగ్యం కలుగుతుందని కోదాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో గల శివాలయంలో కార్తీకమాస ఏకాదశి సందర్భంగా ఎర్నేని బాబు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివుని అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు కార్తీక మాసం ఆధ్యాత్మికతకు ప్రతీక అన్నారు. ఆలయంలో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలి..



**- రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి..**
**- జిల్లా కలెక్టర్ నంద లాల్ పవార్**

తుంగతుర్తి నవంబర్ 12 నిజం చెపుతాంరైతులు నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి రికార్డులు పరిశీలించి, విద్యార్థులతో మమేకమై, చదువులపై ఉపాధ్యాయ దృష్టి సారించి మంచి మార్కులు పొందే విధంగా కృషి చేయాలని కోరారు. కుల సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ధాన్యా%శీ% 17% వచ్చేటట్లు చూడాలని, రైతులు దళారులకు నమ్మి విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి ప్రభుత్వం అందించిన మద్దతు ధర పొందాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఈకార్యక్రమంలోతహశీల్దార్ దయానందం, ఎంపీడీవో శేషు,ఏపీఎం కొమ్ము రాంబాబు, ఎంఈఓ బోయిన్ లింగయ్య,సీసీ గడ్డం యాదగిరి, ఐకేపీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి శ్రీ కంఠమహేశ్వర స్వామి కళ్యాణానికి ఆహ్వానం

సంస్థాన్ నారాయణపురం,నవంబర్12,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం శ్రీ కంఠమహేశ్వర,సురమాంబ దేవి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వాన పత్రిక అందజేశారు దేవస్థానం కమిటీ.ఈ యొక్క ఉత్సవాలు ఈ నెల15,16వ,తేదీలలో నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు రాపర్తి కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ కంఠమహేశ్వర దేవస్థానం నిర్వహించే కళ్యాణం ఉత్సవాలకు గౌడ కుల బాంధవులు,గ్రామ ప్రజలు,భక్తులు,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ,పత్రికా విలేఖరి పాలకూర్ల యాదయ్య గౌడ్,గౌడ సంఘం నాయకులు,తదితరులు,పాల్గొన్నారు.

# అక్రమ మద్యం విక్రయ దుకాణాలను తొలగించాలనీ సి.ఐ దీపికకు వినతి

ఆలేరు నవంబర్ 12 (నిజం చెపుతాం) గ్రామాలలో ఏరులై పారుతున్న అక్రమ మద్యం విక్రయ దుకాణాలను తొలగించాలని బిజెపి ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఆలేరు పట్టణంలోని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయంలో సిఐ దీపికకు అక్రమ మద్యం దుకాణాలను తొలగించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అనుమతులు లేని మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి విచ్చలవిడిగా మద్యాన్ని విక్రయిస్తున్నారన్నారు.అధికారులు చూసి కూడా చూడట్టుగా వెళ్తున్నారనీ,దీంతో ప్రజలు మద్యానికి బానిసై వారి కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయనీ,బెల్ట్ షాపులు బార్లను తలపిస్తున్నాయన్నారు.మద్యం ప్రియులకు అన్ని రకాల వసతులను బెల్ట్ షాపుల్లో కల్పిస్తున్నారనీ,అదేవిధంగా చట్ట వ్యతిరేకంగా 21 సంవత్సరాలు లోపు యువతకు మద్యం విక్రయించడంతో మద్యం మత్తులో డ్రగ్స్ కు బానిసై అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు.యువత వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారనీ,రాత్రి వేళల్లో రోడ్ల పైన,విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా మద్యం సేవించి మద్యం బాటిల్స్ ని పగలగొడుతున్నారనీ,మహిళలకు రక్షణ కరువైందనీ,తక్షణమే అనుమతి లేని మద్యం విక్రయ దుకాణాలను,బెల్ట్ షాప్ నిర్వాహకులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తెలిపారు.బెల్ట్ షాపులను తొలగించకపోతే రానున్న రోజుల్లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యపరిచి సంబంధిత అధికారుల కార్యాలయం ముందు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించి బెల్టు షాపులను పూర్తిగా తొలగించే విధంగా చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్,మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మి బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తెరల శంకర్,మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అర్చన,మండల ఉపాధ్యక్షుడు మాస పేట రాజు,కంటి రవి,ఓ బి సి మండల కార్యదర్శి అంకం రాజు,శక్తి కేంద్రం ఇంచార్జ్ వద్దేపల్లి కిషన్,మండల నాయకులు కటికే వెంకటేష్,మిట్టపల్లి భాస్కర్,అమరేందర్,బైరి మహేందర్,గడ్డం సందీప్,స్వామి,శ్యామల,శ్రీకాంత్,కృష్ణమూర్తి,సారయ్య,కాంద్రాజు



శ్రీనివాస్,గిరబోయిన పరుశరాములు,కొత్తపెల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ



చింతపల్లి నవంబర్ 12 నిజం చెపుతాం. చింతపల్లి మండల పరిధిలోని మంగళవారం జిల్లా వైద్యాధికారి డా.పుట్ల శ్రీనివాస్ పోలేపల్లి రాం నగర్ పల్లె దవాఖాన,అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.పల్లె దవాఖాన లో రికార్డు లను పరిశీలించారు.సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ప్రజలకు సేవలందించాలని,విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అంగన్వాడీ కేంద్రం లో బాలింతలు,పిల్లలకు అందుతున్న సేవల గురించి వాకబు చేశారు.గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని,క్రమం తప్పకుండా పిల్లల ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి అని సూచించారు.వెంట డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కేస రవి,వైద్యాధికారి వంశీ కృష్ణ,సూపర్వైజర్ లు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో రైస్ మిల్లుల తనిఖీ- రైతులకు న్యాయం చేసేలా చర్యలు

## - ఎస్పీ శరత్ చంద్ర పవర్

మిర్యాలగూడ నవంబర్ 12 (నిజం న్యూస్)నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని పలు రైస్ మిల్లులను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో నేరుగా మాట్లాడి, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరుగాలని స్పష్టం చేస్తూ, మిల్లర్ల వద్ద మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకతను పెంపొందించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతుందని ఎస్పీ తెలిపారు.రైతుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తామని, మద్దతు ధరలు సకాలంలో అందేలా చూడడంలో ప్రభుత్వం, పోలీసు శాఖ చురుకుగా వ్యవహరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ఇతర పోలీసు అధికారులు కూడా పాల్గొని, మిల్లుల్లో పరిస్థితులను సమీక్షించారు. ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ, "రైతుల కష్టం వృథా కాకుండా వారికి న్యాయం జరిగేలా మేము అన్ని చర్యలు తీసుకుంటాము" అని పేర్కొన్నారు.



# శిరిడి సాయిబాబా ఆలయం లో సామూహిక శ్రీ సత్యనారాయణ వ్రతాలు - భక్తుల సందడి



మిర్యాలగూడ నవంబర్ 12 (నిజం న్యూస్ నల్గొండ జిల్లా మిర్యాలగూడ హనుమాన్ పేటలోని షిరిడి సాయిబాబా ఆలయంలో కార్తీక మాస పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ఏకాదశి రోజున సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ ప్రధాన అర్చకులు గోవింద్ పాండే స్వామి పూజా కార్యక్రమాలను భక్తులచే అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.సామూహిక వ్రతానికి పెద్ద సంఖ్యలో దంపతులు, భక్తులు హాజరై శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించారు. స్వామి వారి ఆశీస్సులు అందుకునేందుకు భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వెంకటేశ్వర్లు, గంధం సైదులు, పద్మ, శోభారాణి, కిరణ్, ధనలక్ష్మి, నాగమణి, విజయలక్ష్మి తదితరులు చురుకుగా పాల్గొని విజయవంతం చేశారు.పర్వదిన ఉత్సవం సందర్భంగా స్వామి వారి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామి వారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం శాంతి, సౌఖ్యాలతో ఉండాలని ప్రార్థనలు చేశారు.

# హరిహర పుత్ర అయ్యప్ప స్వామి 19వ మండల పూజ మహోత్సవం

## - చైర్మన్ అయిత రాములు, అధ్యక్షుల నూనె వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బ్రోచర్ ఆవిష్కరణ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 12(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ శబరి నగర్ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవ కార్యక్రమాల బ్రోచర్ ను మంగళవారం రోజు అయ్యప్ప స్వామి గుడి ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో చైర్మన్ అయిత రాములు, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్ల చేతుల మీదుగా బ్రోచర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భువనగిరి పట్టణంలో గత 19 సంవత్సరాలుగా శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. అందులో భాగంగానే ఈ సంవత్సరం నవంబర్ 16 2024 నుండి 14 జనవరి 2025 వరకు అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం అలాగే దేవాలయంలో జరిగే నిత్య పూజలు గణపతి హోమం, నవాభిషేకములు, అష్టాదశ కలశాభిషేకం, వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ,నిత్య పూజ,గోపూజ,పడిపూజ సాయంత్రం అష్టాదశ కలశపూజ,పల్లకి సేవ అనంతరం హరివరాసనం వంటి కార్యక్రమాలు ఆలయ అర్చకులు బి.కృష్ణ కుమార్ శర్మ ఆధ్వర్యంలో అలాగే కేరళ రాష్ట్ర శబరిమల ఆలయ పూజారి రాజీవ్ నంబూద్రి ఆధ్వర్యంలో 40 రోజులపాటు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించబడును. నవంబర్ 16 2024 శనివారం రోజు గణపతి హోమం,ఓంకార ధ్వజారోహణం, మండలకాల హోమగుండ ఆవిర్భావం, ధ్వజ పూజ,గోపూజ మరియు సుదర్శన హోమం నిర్వహించబడును. నవంబర్ 17 2024 ఆదివారం రోజు మహా ధ్వజ రోహణం (కోడి మేట్యం) ఉదయాస్తమాన పూజలు మహా లింగార్చన దివ్య పడిపూజ ప్రారంభం. డిసెంబర్ 7 2024 శనివారం రోజు శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అభిషేకములు, వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ,అర్చన మరియు కళ్యాణం జరుపబడును. డిసెంబర్ 20 2024 శుక్రవారం రోజు పల్లి వేట ఉత్సవం, 21వ తేదీ శనివారం రోజు తిరుపతి వాస్తవ్యులు డాక్టర్ చంద్రమౌళి గురు స్వామి తనయుడు సి. వెంకటేశ్వర శర్మ గురు స్వామి ఆధ్వర్యంలో పంబ ఆరట్టు మహోత్సవంలో శబరిమల ఆలయంలో పంబ ఆరట్టు నిర్వహించే సమయంలో గరుడ పక్షులు ఏ విధంగానైతే సంచరిస్తాయో అదేవిధంగా భువనగిరి పట్టణంలో నిర్వహించే పంబా ఆరట్టు కార్యక్రమంలో గరుడ పక్షులు రావడం గొప్ప విశేషం అన్నారు. డిసెంబర్ 27 శుక్రవారం రోజున మండల ముగింపు ఉత్సవంలో భాగంగా మహిషి సంహారం,మండల పూజ పూర్ణాహుతి, పుష్పాభిషేకం,దివ్య పడిపూజ,ధ్వజా అవరోహణం,(కోడి అరక్కం) పవళింపు సేవ, హరివరాసనం మరియు ఉదయాస్తమాన పూజ సంపూర్ణంతో మండల పూజ ముగింపు చేయబడును. జనవరి ఒకటి 2025 బుధవారం రోజు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శ్రీ ధర్మశాస్త్ర శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారికి అఖండ నెయ్యాభిషేకం,పడిపూజ మరియు ప్రత్యేక పూజలు నిర్వహించబడును. జనవరి 10 2025 శుక్రవారం రోజు వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తికి అభిషేకములు, వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ మరియు కళ్యాణ మహోత్సవం నిర్వహించబడును. నేటి కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశం ఈ సంవత్సరం 1246 జంటలతో స్వామివారికి 108 కలశాలతో స్వయంగా భక్తుల సహస్రాలతో అభిషేకం నిర్వహించబడునని చైర్మన్ అయితే రాములు అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం, కోశాధికారి శ్యామ్ లాల్ ఘటాని,ఆర్గనైజింగ్ కార్యదర్శి చీకటిమల్ల రాములు,మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్, పిఆర్ఓ పాలకుర్తి వేణుమాధవ్,పోకల సోమన్న, సుగ్గుల చంద్రశేఖర్,శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విద్యా సాధనకై పోరాడుదాం

## -ఏ ఐ ఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున



మిర్యాలగూడ నవంబర్ 12 (నిజం న్యూస్)శాస్త్రీయ విద్య సమ సమాజ స్థాపనకై, ఆధిపత్య, అనువాద మరియు విద్యా కాషాయకరణను వ్యతిరేఖంగా పోరాడాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు మంగళవారం రోజు యాదగిరిపల్లి మిర్యాలగూడఏ ఐ ఫ్ డి ఎస్ కార్యాలయంలో ఏ ఐ ఫ్ డి ఎస్ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులుపోతుగంటి కాశి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున హాజరై మాట్లాడుతూ విద్యాలయాల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించుటకై, సమాజంలో ఉన్న అసమానతలు తొలగిపోవాలని, సమ సమాజ స్థాపనకై,ప్రైవేటు,కార్పొరేట్ విద్యా వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దోపిడి, పీడన లేని సమాజానికై, కుల,మత,లింగ భేదాలు లేని సమాజానికై ఉద్యమించాలన్నారు. విద్య, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో, కళాశాలల్లో, యూనివర్సిటీలో, వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటమే మార్గమన్నారు. స్కాలర్ షిప్స్ రియంబర్స్ మెంట్, ఫెలోషిప్స్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలంటే విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేయాలని వారు అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ కి సొంత భవనాలు నిర్మించి, పెంచిన కాస్మోటిక్ మెస్ చార్జీలను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ హాస్టల్స్ లొ సందర్శనలు చేయాలనీ, ఏ ఐ ఫ్ డి ఎస్ సభ్యత్వం పూర్తి చేయాలనీ నిర్ణయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ ఏ ఐ ఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి వస్కుల భరత్, జిల్లా కమిటీ సభ్యులు ఇమనియల్, సందీప్, వెంకటేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల సదనం సంఘటనలో జిల్లా కలెక్టర్ తీసుకున్న చర్యలకు ధన్యవాదాలు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 12(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బాల సదనంలో ఈనెల 14వ తేదీన జరిగిన సంఘటనను వారంరోజుల పాటు దాచి పెట్టిన అధికారులపై జిల్లా కలెక్టర్ హనుమంతరావు తీసుకున్న చర్యలను స్వాగతిస్తున్నామని, జిల్లా బాలలందరి పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ జిల్లా అధ్యక్షులు ఎం డి ఇంతియాజ్ లు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని బాల సదనం లో ఈనెల 14న జరిగిన సంఘటనను ఈనెల 20 వరకు,వారంరోజుల పాటు దాచి పెట్టిన డీసీపీఓ (అవుట్ సోర్సింగ్ ఉద్యోగి) సైదులు ను,బాలసదనం సూపరింటెండెంట్ (అవుట్ సోర్సింగ్ ఉద్యోగి) లలిత లను విధుల నుండి తొలగిస్తూ కలెక్టర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారని వారు తెలిపారు.అలాగే జిల్లా బాలల సంరక్షణ కమిటీ (సీ డబ్ల్యూ సి) చైర్మన్ మరియు సభ్యులు బాలసదనం సంఘటనపై సకాలంలో, తగిన విధంగా స్పందించకపోవడంతో సంబంధిత శాఖా కమీషనర్ కు లేఖ వ్రాయడం,బాల సదనం లో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఐసిడిఎస్ రెగ్యులర్ ఉద్యోగి మహాలక్ష్మి పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారికి లేఖ వ్రాయడం చాలా హర్షించదగ్గ విషయమని వారన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు ఎలాంటి భంగం కలిగినా, బాలల పై ఎలాంటి దాడులకు పాల్పడినా, చట్టం తన పని తాను చేసుకు పోతుందని వారన్నారు. జిల్లాలోని సంఘ విద్రోహ శక్తులకు, కలెక్టర్ తీసుకున్న నిర్ణయాలు,చర్యలు గుణపాఠం కావాలని వారన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా "చైల్డ్ ఫ్రెండ్లీ జిల్లా" గా గుర్తింపు తేవడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధి తో కృషి చేయాలని వారు కోరారు.

# కోడంగల్ లో రైతులపై అధికారుల అక్కసుతో కలెక్టర్ పై దాడి



## - ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నిరసన

మిర్యాలగూడ నవంబర్ 12 (నిజం న్యూస్)వికారాబాద్ జిల్లా కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం దుద్యాల మండలం లగచర్ల గ్రామం వద్ద ఓ ప్రైవేట్ ఫార్మా కంపెనీ స్థాపన కోసం రైతుల వ్యవసాయ భూములను బలవంతంగా కొనుగోలు చేయాలని నిర్ణయించినప్పుడు, ఆ ప్రాంత రైతులు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మరియు ఇతర అధికారులు రైతులతో శాంతియుతంగా కాకుండా, వారిని రెచ్చగొట్టే పద్ధతిలో వ్యవహరించారని రైతులు ఆరోపిస్తున్నారు.ఈ ఘటన తరువాత, ఆ ప్రాంత గిరిజన, బంజారా, లంబాడి రైతులు ఆగ్రహంతో స్పందించారు. కొడంగల్ నియోజకవర్గంలోని గిరిజన రైతులు ఈ చర్యను నిరసిస్తూ, ప్రైవేట్ ఫార్మా కంపెనీ ఏర్పాటును వ్యతిరేకించారు. వారు తమ వ్యవసాయ భూములను లాక్కోవడాన్ని "మా నోటి కాడ కూడు లాక్కుంటున్నారు" అని అభివర్ణించారు.ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఈ దాడిని దురదృష్టకరమైన సంఘటనగా పేర్కొంది. సంఘం నాయకులు, ప్రభుత్వం, పోలీసు శాఖపై రైతులకు వ్యతిరేకంగా ఎటువంటి చర్యలు తీసుకోవద్దని డిమాండ్ చేశారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను తొలగించి, సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని, వ్యవసాయ భూములను బలవంతంగా లాక్కోవద్దని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ రామచంద్రనాయక్, మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు ధనావత్ చిట్టిబాబు నాయక్, కుర్ర సేవా నాయక్, జడ్పిటిసి అడవిదేవులపల్లి, ఆంగోత్ హాతీరాం నాయక్, జిల్లా బంజారా సేవా సంఘం నాయకులు ధనవత్ సూర్య నాయక్, కుర్ర శ్రీను నాయక్, లావూరి శ్రీను నాయక్, ధనవత్ సైదా నాయక్, రమావత్ వినోద్ నాయక్, అజ్మీర శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దాడిని వ్యతిరేకిస్తూ నిరసన

రాజపేట,నవంబర్12(నిజంచెపుతాం) వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ పై లగ్గచర్ల గ్రామస్తుల దాడి చేయడానికి ఖండిస్తూ. రాజాపేట తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దామోదర్,నయాబ్ తహసిల్దార్ వెంకటేశ్వర రెడ్డి మరియు రెవిన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.



# కార్ ట్రావెల్స్ యూనియన్ ఆధ్వర్యంలో గ్యర్మి పండుగ -వేడుకలో బిఎల్ఆర్

మిర్యాలగూడ నవంబర్ 12 (నిజం న్యూస్) మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ నందు కార్ ట్రావెల్స్ యూనియన్ ఆధ్వర్యంలో గ్యర్మి పండుగ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) గారు పాల్గొని ఆత్మీయులుగా వారి ఆశీస్సులు అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ సభ్యులు, ఆర్టీవో బలరాం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, స్కైలాబ్ నాయక్, డైమండ్ శ్రీనివాస్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.





## సమ సమాజ స్థాపనే ధ్యేయం



**- ఆర్థిక అసమానతలు తొలగాలి**
**- ప్రతీ కుటుంబం సర్వేకు సహకరించాలి**
**- డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ నేతృత్వంలో పేదలకు మంచి రోజులు**
**- కాంగ్రెస్ మరిపెడ పట్టణ నాయకులు వెంకన్న**

మరిపెడ, ప్రజాతంత్ర, నవంబర్ 12: తెలంగాణ రాష్ట్రంలో సమసమాజ స్థాపన నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందదని, అందులో భాగంగానే కుటుంబ సమగ్ర సర్వే నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మరిపెడ పట్టణ ఎనిమిదవ వార్డు నాయకులు వెంకన్న నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మరిపెడ మున్సిపాలిటీలోని ఎనిమిదో వార్డులో సమగ్ర సర్వేపై వార్డువాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే పేదలకు సంక్షేమం చేకూరుతుందని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ నాయకత్వంలో డోర్నకల్ లో పేదలకు సంక్షేమం సకాలంలో అందుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే నిజమైన అర్హులకు పథకాలు అందించినందుకు సీఎం రేవంత్ రెడ్డి గారు కుటుంబ సమగ్ర సర్వే, అదేవిధంగా బీసీ కుల గణన కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు. ఈ సర్వేలతో రాష్ట్రంలోనే అన్ని వర్గాల్లో ఆర్థిక సమానతలు తొలగి.. సామాజిక సమన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అన్ని కుటుంబాలు ఆర్థిక స్వావలంబన పొదినే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, సమగ్ర సర్వేకు అన్ని కుటుంబాలు సహకరించాలని కోరారు. ఎన్యుమరేటర్లు సర్వేకు వచ్చిన సమయంలో వారు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం తెలుపుతూ.. అన్ని వివరాలు అక్రమంగా అందించాలని తద్వారా ప్రభుత్వాలకు సంక్షేమం అర్హులకు అందించడంలో సులభతరం అవుతుందన్నారు. ఆయన వెంట ఎన్యుమరేటర్, ప్రభుత్వ సిబ్బంది ఉన్నారు.

## వికారాబాద్ కలెక్టర్ గ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.టీఎన్జీవోస్ యూనియన్

ఏటూరునాగారం(ములుగు)నవంబర్12 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ ని కొంతమంది రైతుల పేరు మీద జరిపిన దాడికి మరియు కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ యొక్క ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మీద జరిగిన దాడిని తెలంగాణ ఎన్జీవోల సంఘంగా తీవ్రంగా ఖండిస్తున్నామని దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని జిల్లా అత్యున్నత అధికారైన కలెక్టర్ శ్రీ ప్రతీక్ గారి మీద జరిగిన దాడి పట్ల ప్రభుత్వం



తప్పకుండా చర్యలు తీసుకోవాలని ప్రజాసేవలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నప్పట్టికీ వాటిని పరిష్కరించుకునే మార్గం ఒకటి తప్పక ఉంటుంది, అంతే గాని చట్టాన్ని తమ చేతిలో తీసుకొని అధికారుల మీద దాడులు చేయడం హేయమైన చర్యని దానికి తెలంగాణ ఎన్జీవోల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదని తెలంగాణ ఎన్జీవో ల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు, కార్యదర్శి మేడి చైతన్య, కోశాధికారి భూక్య లాల్ నాయక్ తదితర టీఎన్జీవో నాయకులు తెలియజేశారు.

## కుల గణనతో అన్ని వర్గాలకు న్యాయం

**- పండగ వాతావరణంలో సర్వే:**

- సమగ్ర బిసి కులగణలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ టోనీ:



తంగళ్లపల్లి, నవంబర్12, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇందిరానగర్ లో జరుగుతున్న సమగ్ర కుల గననలలో సర్వే చేస్తున్న ఎన్యుమారెటర్ల తో కలసి పాల్గొని వివరాలు తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ టోని, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరల నర్సింగ్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల గణన సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరుతూ, ఎలాంటి అపోహలకు తావు లేకుండా సర్వే జరుగుతుంది, ప్రతిపక్షాల బూటకపు మాటలు నమ్మద్దు, ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల్లో పూర్తి స్థాయిలో పాల్గొనాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రవీణ్ టోనీతో పాటు నర్శింగం గౌడ్, పెద్దూరి తిరుపతి, రెడ్డి పరశురాములు, కొత్త రవీందర్, పయ్యావుల శ్రీకాంత్, బండి యోగి, వివేక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మైక్ సెట్ వితరణ

ఇల్లంతకుంట నవంబర్ 12(నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్లా జిల్లా ఇల్లంతకుంట మండలం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల దాచారం ఉపాధ్యాయులు పాఠశాలకు ప్రార్థన ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి 18 వేల రూపాయల మైక్ సెట్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి చేతుల మీదుగా పాఠశాలకు అందించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి శ్రీనివాస్,దావీద్,శ్రీనివాస్, ఆనంద్ కుమార్,సురేష్, సంజీవ్,శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# అంతర్గామ మండలంలో.. పలు వడ్లు కొనుగోలు కేంద్రలను ప్రారంభించిన ఎమ్మెల్యే

రామగుండం నవంబర్ 12 (నిజం చెపుతాం) రైతు కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంవడ్లు, కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తాం.సన్నడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్.యాసంగికి అనురాధ కార్తెలో నార్లు పోయాలి.రైతుల కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. అంతర్గం మండలం వీసంపేట్ పోట్యల ,సోమనపల్లి,మంగళవారం రోజున, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ధాన్యంలో ఎలాంటి కటింగ్ లేకుండా.. వడ్ల కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని రైతులు భరోసాగా ఉండాలని తెలిపారు.దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వాటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని,ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు.నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు.తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరు వేరుగా ఉంచాలని మిలర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని, ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని,తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు.యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని




రైతులకు వివరించారు. 1010, 64,118 రకాల యాసంగికి అనుకూలమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని,ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమాల్లో గ్రామ సమాఖ్య సంఘం నిర్వహులు,మాజీ సర్పంచులు, ఎంపీటీసిలు, కాంగ్రెస్ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర సర్వేలో తప్పులు లేకుండా చూడాలి

**- జిల్లాకలెక్టర్ సందీప్ కుమార్ ఝా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ఆకస్మిక తనిఖీ**



సిరిసిల్ల,నవంబర్ 12,(నిజం చెపుతాం )సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యుమరేటర్లు నిబద్ధత, అంకిత భావంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు.సమగ్ర ఇంటింటి కుటుంబ (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల) సర్వే సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో కొనసాగుతుండగా, మంగళవారం కలెక్టర్ 17వార్డ్, 28వ వార్డ్ లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బంది చేస్తున్న సర్వేను కలెక్టర్ పరిశీ లించారు. సర్వేలో భాగంగా తీసుకుంటున్న సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. సమాచారం ఇవ్వడానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని పలు గృహాల వాసులను వివరాలు అడిగి ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో తు.చ. తప్పక ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేయాలన్నారు.సర్వే ప్రక్రియలో ఎన్యుమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సర్వేపై ప్రజలకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి చేయాలన్నారు. ప్రజలు ఎలాంటి అపోహాలు పడకుండా ఎన్యుమరేటర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచి పెట్టవద్దని, అన్ని కుటుంబాల వివరాలు సేకరణ సమగ్రంగా సేకరణ చేయాలని ఎన్యూమరేటర్లను ఆదేశించారు. సర్వేను అధికారులు తనిఖీ చేయాలని సూచించారు. ప్రజలు సమాచారాన్ని అందించి సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు. తనిఖీలో ఎన్యూమరేటర్లును, సూపర్వైజర్లు ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే ఫారాల నమోదును పరిశీలించారు. కోడ్‌లు స్పష్టంగా రాశారా, ఫార్మాట్‌లో ఉన్నాయా లేదా పరిశీలించి ఎలాంటి తప్పులు లేకుండా స్పష్టంగా వ్రాయాలని దిశానిర్దేశం చేశారు ఈ పర్యటనలో సిరిసిల్ల ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ లావణ్య, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గాదగోని శ్రీకాంత్ జన్మదిన వేడుకలు,అన్నదాన కార్యక్రమం

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**




వేములవాడ,నవంబర్ 12(నిజం చెపుతాం) దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1298 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ ముందు, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా దుబాయి వాస్తవ్యులు వెన్నపూస శ్రీహరిరెడ్డి జయలక్ష్మి దంపతులు, బెజ్జంకి మండలం దాచారం వాస్తవ్యులు గాదగోని శ్రీకాంత్ శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాల చందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు.అన్నదాన కార్యక్రమానికి శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే అన్నదాతలు ట్రస్టు సభ్యులను గాని, ట్రస్టు ఫోన్ నం 92469 39388 నంబరు ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, పొలాస రాజేందర్, సగ్గ రాహుల్, దురిశేటి నాగరాజు, గాదగోని శ్రీకాంత్ మరియు మిత్రబృందం పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బందికి కిట్ ఆర్టికల్ పంపిణి...

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 12 (నిజం చెపుతాం)క్షేత్ర స్థాయిలో పని చేసే పోలీసుల సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత,మంగళవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా రావుల గిరిధర్ ఐపీఎస్ జిల్లా సిబ్బందికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కిట్ ఆర్టికల్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. మాట్లాడుతూ.. పోలీసులు చలి వానా ఎండా కాలాల్లో విధులు నిర్వహించే పరిస్థితులు ఉంటాయన్నారు. పోలీసులకు ఏ ఆటంకాలు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా తమ పై ఉంటుందని, అందుకు శీతాకాలంను దృష్టిలో ఉంచుకొని 'వులెన్ జాకెట్' వులెన్ బ్లాంకెట్స్ ముస్కిటోనెట్, టి షర్ట్స్, లను సిబ్బందికి పంపిణీ చేశామని జిల్లా శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్. గారు తెలిపారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే పోలీసు సిబ్బంది సంక్షేమానికి తాము అత్యంత ప్రాధాన్యత నిస్తామని, ప్రతి ఉద్యోగి వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ,రాందాస్ తేజావత్, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, సైబర్ క్రైమ్ డిఎస్పి, రత్నం, సాయుధల రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, వనపర్తి సీఐ, కృష్ణ,కొత్తకోట సిఐ రాంబాబు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్ , స్టోర్ ఇంచార్జ్, సుదర్శన్ గారితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఉద్యోగులు

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 12(నిజం చెపుతాం) వికారాబాద్ లో రెవెన్యూ అధికారులపై జరిగిన భౌతిక దాడికి నిరసనగా వనపర్తి ఐ డి ఓ సి లో నిరసన వ్యక్తం చేసిన రెవెన్యూ, వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది. బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి వినతి పత్రం అందజేసిన ఉద్యోగులు.



## ఈనెల 14 నుండి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు. గ్రంథాలయాలు విజ్ఞాన బండ గారము జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు బానోతు రవి చందర్

ఏటూరునాగారం(ములుగు) నవంబర్12 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారమని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు బానోతు రవి చందర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వారం రోజుల పాటు జరిగే వారోత్సవాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, 14వ తేదీన ముఖ్య అతిథిచే వారోత్సవాల ప్రారంభం కార్యక్రమం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ ను స్మరించుకునే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 17న విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీ, 18న వకృత్వ పోటీ, 19 మహిళా దినోత్సవం లో రంగోలి పోటీ, 20న ముగింపు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో విద్యార్థులు, మేధావులు అన్ని రంగాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రాజన్న ను దర్శించుకున్న సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



వేములవాడ,నవంబర్ 12 (నిజం చెపుతాం) దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని మంగళవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ఈవో వినోద్ రెడ్డి తో పాటు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేశారు. వారి వెంట ఆలయ అధికారులు, నేతలు ఉన్నారు.వెంట ప్రోటోకాల్ ఏఈఓ గజ్వేల్ రమేష్ బాబు, ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు ఆలయ ఇన్స్పెక్టర్ నునుగొండ రాజేందర్ గొట్టం గిరి ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే 44 కొత్త కోట మండలం కనిమెట్ట దగ్గర బొలెరో వాహనం బోల్తా పలువురికి తీవ్ర గాయాలు



కొత్త కోట మండల రిపోర్టర్ 12(నిజం చెపుతాం దిన పత్రిక ) కొత్త కోట మండలం కనిమెట్ట గ్రామం దగ్గర నేషనల్ హైవేపై బొలెరో వాహనంపై ప్రయాణిస్తున్న బూత్కూరు గ్రామ వ్యవసాయ కూలీలు బొలెరో వాహనం టైర్ పంచారు కావడంతో అదుపుతప్పి వాహనం రోడ్డుకు అడ్డంగా పల్టీలు కొట్టడంతో వాహనంలో ప్రయాణిస్తున్న వ్యవసాయ కూలీలు దాదాపుగా 30 మంది తీవ్ర గాయాలతో వనపర్తి పట్టణం కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స చేయుచుండగా, కొత్తకోట మండలం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు చెన్నకేశవరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు జోయబ్, టిఆర్ఎస్ పార్టీ మండల యువత ప్రధాన కార్యదర్శి చిట్యాల రాము, గాయాలైన వారందరినీ పరామర్శించారు, తీవ్ర గాయాలతో ఉన్నవారిని మెరుగైన చికిత్స కోసం మహబూబ్నగర్ లేదా హైదరాబాద్ కు పంపించి చికిత్స చేయించాలని ప్రధాన డాక్టర్లకు సూచించడం జరిగినది,

## రేవల్లి మండలం అన్ని గ్రామాలలో ఐ కే పీ మరియు పీ ఏ సీ ఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



రేవల్లి మండలం రిపోర్టర్ 12 (నిజం చెపుతాం) రేవల్లి మండలం మరియు మండలం లోని అన్ని గ్రామాలు తల్పునూర్, కేశంపేట, కేశంపేట తండా, చెన్నారం, నాగపూర్,మరియు గౌరిదేవి పల్లి,అన్ని గ్రామాల లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడల పార్వతాలు,ఉమ్మడి గోపాల్ పేట్ మండల ఇంచార్జి సత్యశీలా రెడ్డి,సింగిల్విండో చైర్మన్ లోడే రఘు యాదవ్,మాజి వైస్ ఎంపీపీ వెంకతెష్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, సురేష్ గౌడ్, ఏ పీ ఓ సావిత్రమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు గ్రామ ప్రజలు పాల్గొనారు

## ఇంటి ఫినిషింగ్ కొరకు ఆర్థిక సహాయం



కల్వకుర్తి తలకొండపల్లి ప్రతినిధి సిద్ధిక్ నవంబర్ 12 ( నిజం చెపుతాం ):తలకొండపల్లి మండలం పరిధిలోని లింగరావుపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణం అసంపూర్తి ఇండ్ల నిర్మాణం లో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన మీరిగిరి నారాయణ తండ్రి పేరు జంగయ్య ఇంటి ఫినిషంగ్ కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మాజీ చైర్మన్ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పిటిసి వెంకటేష్ అన్నగారు తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ , ఇప్పించడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన మీరిగిరి నారాయణ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ అన్నగారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఓరుగంటి వెంకట రెడ్డి గమాజీ మండల్ కో - ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఎలమందరెడ్డి,చిట్టిల యాదయ్య,గ్రామ అధ్యక్షుడు యాదయ్య,జంగయ్య,విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న - కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్

### - మేడిగడ్డ తాండ లో కొనసాగుతున్న సర్వే



కల్వకుర్తి అమనగల్ ప్రతినిధి సిద్ధిక్ నవంబర్ 12 ( నిజం చెపుతాం ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి ఇంటి వారు తప్పకుండా పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కె.ఎన్.ఆర్ యూవ సేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ అన్నారు.మంగళవారం అమనగల్ మండలం పరిధిలోని మేడిగడ్డ తాండ గ్రామ పంచాయతీ లో ఎస్.జి.టి టీచర్లు సంతోషి,స్వప్న,ఆశవర్కర్ సరోజ,ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్, బుక్ కీపర్ మంగ, ఆధ్వర్యంలో జరిగిన కుటుంబ సర్వేలో విజయ్ రాథోడ్ పాల్గొని అధికారులు చేపడుతున్న సర్వేను పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించినారు. ప్రతి ఇంటి వివరములు సేకరించడానికి ఎన్యూమరేటర్లు మీ ఇంటి వద్దకు వచ్చే వారికి పూర్తి సమాచారం ఇచ్చి సహకరించాలని ఆయన ప్రజలను కోరారు సర్వే వలన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ వివరాలతో పాటు కుల వివరాలు తెలియడం వలన ప్రభుత్వం బీద ప్రజలకు అన్ని విధాలుగా సహకరించడానికి ప్రయత్నిస్తారని ఆయన అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు సర్వేలో పాల్గొంటున్నట్లు తెలిపారు,ఇంటికి వచ్చే రోజున అన్ని వివరాలు దగ్గర ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు కిషన్,పవన్,రమేష్,లక్ష్మీ, పాండు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

గోపాల్పేట్ మండల రిపోర్టర్ నవంబర్ 12(నిజం చెబుతాం)తెలంగాణ రాష్ట్రం చేపట్టిన రైతులు పండించిన వరి కొనుగోలు కేంద్రాన్ని గోపాల్ పేట్ మండల కేంద్రంలో శ్రీ శ్రీ కోదండరామస్వామి దేవాలయం దగ్గర ఐకెపి సెంటర్ ద్వారా ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే వరి ధాన్యం కొనుగోలు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గింజను . ప్రభుత్వం రైతుల కోసం అనేక కృషి చేస్తుందని తెలిపారు.రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయం, రైతు పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది, రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరను అందిస్తాం, రైతులకు అన్ని విధాలుగా మా ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో, గోపాల్పేట్ సింగల్ విండో చైర్మన్ రఘు యాదవ్ గోపాల్పేట ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్యశిలారెడ్డి టౌన్ అధ్యక్షుడు శివన్న, నాగశేషు,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్,టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి బాలపీర్,కేతేపల్లి వెంకటయ్య, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మునిగళ్ళ ప్రవీణ్ కుమార్,ఐకేపీ సిబ్బంది నిర్మల,ఏపీఎం చంద్రకళ,జిల్లా డీపీఎం అధికారి పాషా, %రాజూ% నాగరాజు,మహిళా సంఘాలు,కొంకల శ్రీశైలం,తెలుగు బాలయ్య,కొంకల వెంకటేష్,కర్రోళ శ్రీరాములు,ఎర్ర నాగుల రాములు,శివలు కాంగ్రెస్ నాయకులు,హమాలీలు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్స్ నివారించడానికి చర్యలు...

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్12 (నిజం చెపుతాం)వర్టికల్స్ పనితీరు మెరుగుపరిచి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి.రిసెప్షన్,స్టేషన్ రైటర్లు,కోర్టు కానిస్టేబుల్ కానిస్టేబుళ్ళ వర్టికల్ సిబ్బందితో సమీక్ష రోజు రోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాలను మరింత సమర్ధవంతంగా అరికట్టడం కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మరిన్ని పటిష్ట చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు. మంగళవారం రోజు ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో స్టేషన్ రైటర్లు, రిస్పెప్షన్,కోర్టుకానిస్టేబుళ్లు, సిసిటిఎన్ఎస్ అపరేటర్లతో ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించి అహగాహన కల్పించారు.ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. సైబర్ క్రైం కేసులను త్వరితగతిన పరిష్కారం చేయడం లక్ష్యంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు కనీస సౌకర్యాలు కల్పించాలని, వారు ఇచ్చే ఫిర్యాదుపై సత్వర న్యాయం అందేవిధంగా విధులు నిర్వర్తించాలని ఆయన అన్నారు.నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా సైబర్ క్రైం బాధితులు ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేకుండా నేరుగా పిర్యాదు చేయవచ్చని, దీనిపై అవగాహన లేని వారు టోల్ ఫ్రీ నెంబర్ 155260 నెంబర్ కు ఫోన్ చేసి బాధితులు వివరాలు వెల్లడిస్తే నేరుగా పోర్టల్ లో వారు నమోదు చేస్తారని చెప్పారు. దీని ద్వారా పిర్యాదు నమోదు అయిన వెంటనే సంబందిత పోలీస్ స్టేషన్ ద్వారా బ్యాంకుకు సమాచారం ఇవ్వడం ద్వారా సైబర్ క్రైమ్ కు సంబందించిన నగదు బదిలీలను నిలిపి వేయడం ద్వారా బాధితులు నష్టపోకుండా నివారించే అవకాశం ఉందని ఆయన తెలిపారు.ముఖ్యంగా సైబర్ క్రైమ్స్ ద్వారా పెద్ద మొత్తంలో కేసుల నమోదుతో పాటు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. ఓటిపిల పేరుతో, ఓఎల్ఎక్స్, ఫేస్ బుక్ నకిలీ ఐడిల రూపంలో, మొబైల్ ఫోన్లకు మెసేజ్ లు పంపి ఆ లింక్ క్లిక్ చేయడం, క్యూఆర్ కోడ్ స్కానింగ్, మల్టీ లెవల్ మార్కెటింగ్స్, ఉద్యోగాల కల్పన పేరుతో జరుగుతున్న మోసాల లాంటి అనేక రకాల సైబర్ నేరాలు జరుగుతున్న క్రమంలో బాధితుల బ్యాంకు ఖాతాలు ఖాళీ కాకుండా నివారించే అవకాశం కలుగుతుందని ఆయన చెప్పారు.గ్రామ పోలీసు అధికారులు ప్రతిరోజు తమకు కేటాయించిన గ్రామాలకు వెళ్లి ప్రజలతో మమేకం అవుతూ వారి సమస్యలు తెలుసుకుని పై అధికారులకు తెలుపుతూ ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలని కానిస్టేబుల్స్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ,రాందాస్ తేజావత్, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, సైబర్ క్రైమ్ డిఎస్పి, రత్నం, వనపర్తి సీఐ, కృష్ణ,కొత్తకోట సిఐ రాంబాబు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, డిసిఆర్బి ఎస్సై, రవి ప్రకాష్, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్యుమరేటర్లను సూపర్ వైజర్లు పర్యవేక్షించాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్12 (నిజం చెపుతాం)మంగళవారం గోపాల్ పేట మండల పరిధిలోని తాడిపర్తి, చెన్నూర్ గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్, ఎన్యుమరేటర్లు సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర సర్వేలో భాగంగా ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందిగా చేపట్టాలన్నారు. సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లను సూపర్ వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఏ ఒక్క ఇంటిని వదలకుండా, ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే చేయాలని సూచించారు.ఎన్ని ఇళ్ళు సర్వే పూర్తి చేశారు అనే వివరాలు ప్రతి రోజు సాయంత్రం లోపు స్ప్రెడ్ షీట్ లో నమోదు చేయాలని సూచించారు. సర్వే చేసేటప్పుడు వివరాల నమోదులో అనుమానాలు ఉంటే సాఫ్టేర్ సాయం తీసుకోవాలని సూచించారు. కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి కావాల్సిన సమాచారాన్ని అందించడంలో సహకరించాలన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శనగోపాల్ పేట మండల పరిధిలోని చెన్నూరులో, వనపర్తి మండల పరిధిలోని చీమనగుంటపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో, వ్యవసాయ మార్కెట్ యార్డులో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం క్లీనింగ్ విషయంలో రైతులకు అవగాహనా కల్పించాలన్నారు. ఒక కేంద్రంలో ఒకే రకమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, దొడ్డు, సన్నాలు ఒకే దగ్గర కొనుగోలు చేయడానికి అనుమతించేది లేదని చెప్పారు. రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వారికి వేగంగా నగదు చెల్లింపులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు, తాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎఫ్.ఏ.క్యూ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. పీపీసీ ఇంచార్జిలు సన్న రకం ధాన్యాన్ని గుర్తించడంలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత, వెనువెంటనే లోడింగ్ జరిగి అన్లోడ్ చేసుకుంటేనే రైతులకు నగదు పడుతుందని, కాబట్టి డేటా నమోదు వేగంగా జరగాలన్నారు.అనంతరం, చిట్యాల శివారులో ఉన్న గోదాం లను సందర్శించిన కలెక్టర్ ధాన్యం నిలువ చేయడానికి ఎంత మేర ఖాళీ స్థలం ఉందని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాధ్, వనపర్తి తహసీల్దార్ రమేష్ రెడ్డి, గోపాల్ పేట తహసీల్దార్ తిలక్ రెడ్డి, గోపాల్ పేట ఎంపీడీవో, పీపీసీ నిర్వాహకులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 12 (నిజం చెపుతాం)మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్ 3 పరీక్షల నిర్వహణకు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించి అధికారులకు వారి బాధ్యతలపై అవగాహన కల్పించారు.వనపర్తి జిల్లాలో మొత్తం 8312 మంది విద్యార్థులు గ్రూప్ 3 పరీక్షలు రాయనున్నారు. వీరికి వనపర్తి, కొత్తకోటలో కలిపి 31 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎన్నికల నిర్వహణ మాదిరిగానే గ్రూప్ 3 పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు జాగ్రత్తగా తమ విధులు నిర్వహించాలని, ఏమాత్రం అలసత్వం ప్రదర్శించిన, నిబంధనలు అతిక్రమించిన చర్యలు కఠినంగా ఉంటాయనీ హెచ్చరించారు.ప్రతి సెంటరుకు ఒక డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ను, నియమించడం జరిగిందని, వారు చీఫ్ సూపరింటెండెంట్, రూట్ ఆఫీసర్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్ తో సమన్వయం చేసుకుంటూ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు బాధ్యతలు తీసుకోవాలని సూచించారు.ముందుగానే పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలు ఉన్నాయా లేవా అనిచూసుకొని అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పరీక్ష కేంద్రంలోని ఒక్కో రూమ్ లో విద్యార్థులను ఏ విధంగా కూర్చోబెట్టాలి అనేది ముందుగానే సూక్ష్మ ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. పరీక్ష రోజున డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ తో పాటు ఏ ఒక్క వ్యక్తి మొబైల్ ఫోన్ తో పరీక్షా కేంద్రంలోకి వెళ్ళడానికి వీలు లేదని తెలిపారు. కేవలం చీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రమే అనుమతి ఉంటుందని అదికూడా ఛాంబర్ దాటి బయటికి తీసుకెళ్ళడానికి వీలు లేదన్నారు. ప్రతి ఇన్విజిలేటర్ తో పాటు విద్యార్థులు ప్రతి ఒక్కరినీ చెక్ చేసి పంపించాలని ఆదేశించారు. నవంబర్ 17 న ఉదయం 10 గంటల నుండి 12.30 వరకు జరిగే పరీక్షకు విద్యార్థులను ఉదయం 8.30 నుండి 9.30 వరకు అనుమతించాలని, 9.30 తర్వాత వచ్చే విద్యార్థులకు అనుమతి లేదన్నారు. అదే మధ్యాహ్నం పరీక్ష 3 నుండి 5.30 వరకు నిర్వహించడం జరుగుతుందనీ వీరికి మధ్యాహ్నం 2.30 తర్వాత అనుమతి లేదన్నారు.పరీక్షా కేంద్రానికి వచ్చే విద్యార్థులు తప్పనిసరిగా తన ఒక గుర్తింపు కార్డును (ఒరిజినల్ ) తీసుకొని రావాల్సి ఉంటుందని ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు విద్యార్థి అతనేనా కాదా అనేది ధృవీకరించుకొని లోపలికి పంపించాలన్నారు. ప్రతి విద్యార్థికి బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్ళడానికి అనుమతి లేదని సూచించారు.పరీక్ష సమయం పూర్తి అయ్యాక మాత్రమే ఓ.యం.ఆర్ షీట్ తీసుకొని విద్యార్థిని బయటికి పంపించాలని, పరీక్ష జరుగుతుండగా మధ్యలో ఎట్టి పరిస్థితుల్లో బయటికి వదలడం జరగొద్దని సూచించారు.ఫ్లయింగ్ స్క్వాడ్ లు పరీక్ష జరుగుతున్న సమయంలో ఆకస్మిక తనిఖీకి నిర్వహిస్తూ పరీక్షలు సజావుగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.రూట్ ఆఫీసర్లు కేటాయించిన రూట్ ల వారీగా సమయానికి ప్రశ్న పత్రాలు, ఓ.యం.ఆర్ షీట్ లు పరీక్ష కేంద్రాలకు తరలించడం, పరీక్ష పూర్తి కాగానే భద్రంగా స్ట్రాంగ్ రూమ్ కు తరలించే బాధ్యతలు తీసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్, పరీక్షల నోడల్ అధికారి సంచిత్ గంగ్వార్, రీజినల్ కోడినేటర్ రామ్ నరేష్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రణాళికాయుతంగ కల్వర్ట్ పనులు పూర్తి చెయ్యాలి : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, నవంబర్ 12 ( నిజం చెపుతాం ):- శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా యుద్ధ ప్రతిపాదకన చేపడుతున్న బాక్స్ కల్వర్ట్ వరద నీటి కాల్వ నిర్మాణం పనులలో భాగంగా జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు ఈఈ దుర్గా ప్రసాద్,డీఈ ఆనంద్,ఏఈ భాస్కర్ తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కల్వర్ట్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,లింగంపల్లి అండర్ బ్రిడ్జి వరద నీటితో నిండి పోవడం వలన పరిసర ప్రాంత వాహనదారులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అండర్ బ్రిడ్జి నుండి వరద నీటి కాల్వ,బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నామన్నారు.పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి ముంపు సమస్య పునరావృతం కాకుండా చర్యలు చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,గోపాల్ యాదవ్, సురేష్ రాథోడ్,శ్రీనివాస్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీరస్వామి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సాయి నందన్ ముదిరాజ్



శేరిలింగంపల్లి, నవంబర్ 12 ( నిజం చెపుతాం ) :- శేరిలింగంపల్లి పాపి రెడ్డి కాలనీ లో నివాసం ఉండే సీనియర్ టిఆర్ఎస్ కార్యకర్త వీరస్వామి అనారోగ్య కారణంగా నిన్న చనిపోవడం జరిగింది, పాపి రెడ్డి కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సాయి నందన్ ముదిరాజ్ చనిపోయిన వీరస్వామి కుటుంబానికి ముదిరాజ్ సంఘం తరఫున కొంత ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో కృష్ణ ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్, రాజు ముదిరాజ్, ఉమేష్ ముదిరాజ్, రవి, నరేష్, వెంకటేష్, చిన్ని, బాలరాజ్ ముదిరాజ్, మందుల కృష్ణ ముదిరాజ్, రవి, చంటి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎన్ రెడ్డి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు



జూబ్లీహిల్స్ నవంబర్ 12 (నిజం చెపుతాం న్యూస్) ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి సమావేశమయ్యారు ఈ సమావేశం స్థానిక కార్పొరేటర్ రాష్ట్ర అగ్ర నాయకత్వం మధ్య ముఖ్యమైన పరస్పర చర్యను సూచిస్తుంది ప్రాంతీయ సమస్యలను పరిష్కరించడానికి మరియు అభివృద్ధిని ప్రోత్సహించడానికి రాష్ట్ర అధికారులతో స్థానిక నాయకులు నిమగ్నమై ఉండటం యొక్క ప్రాముఖ్యతకు ఈ సమావేశం డిసెంబరు 7, 2023న పదవీబాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి తెలంగాణ పాలన విధానాల రూపకల్పనలో కీలకపాత్ర పోషించారు.

# మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక పార్టీ అనడానికి నిదర్శనం

**- చందూరి హన్మాండ్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం నవంబర్ 12 (నిజం చెపుతాం న్యూస్) మహారాష్ట్ర లో ఈ నెలలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో "ఇండి కూటమి" ఉలేమా బోర్డు అభ్యర్థులకు తమ మద్దతు తెలపడానికి మరియు కూటమి అభ్యర్థులకు ప్రచారం చేయడానికి 'ఆల్ ఇండియా ఉలేమా బోర్డు మహా వికాస్ అఘాది కూటమి అంటే కాంగ్రెస్‌ంశరద్ పవర్ ఎన్సీపీంఉద్ధవ థాక్రే శివసేన కూటమికి డిమాండ్స్ పెట్టింది. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న వక్ఫ బిల్లు వ్యతిరేకించడం మరియుముస్లింలకువిద్యలయాల్లోనూ, ఉద్యోగాల్లోనూ 10% రిజర్వేషన్లు కల్పించాలి అనడం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు మతపరమైన రిజర్వేషన్లు ఇవ్వకూడదని చెప్పిన ఇస్తామని ఒప్పుకోవడం రాజ్యాంగాన్ని అవమానించడమే రాష్ట్రంలోని 48 జిల్లాల్లో ఉన్నటువంటి మసీదులు, శ్మశానవాటికలు, దర్గాల భూములను కమిషనర్ ద్వారా సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేయాలి అనడం . ప్రతేకంగా నిధులు కేటాయించాలి మసీదుల నుంచి ప్రభుత్వానికి ఎటువంటి ఆదాయం ఇవ్వరు కానీ వాటి అభివృద్ధి కోసం పాటుపడాలి అంటే హిందూ ఆలయాల నుంచి వచ్చినటువంటి ఆదాయం మాత్రం ప్రభుత్వానికి ఇవ్వాలి అనడం ఒకసారి ఆలోచించండి హిందువులారా మహారాష్ట్ర వక్ఫ్ బోర్డు అభివృద్ధికి రూ.1000 కోట్లు నిధులు ఇవ్వాలి అనడం వక్ఫ్ బోర్డ్ ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ హిందూ భూ చట్టం ఎందుకు ఏర్పాటు చేయలేదు 1947 నుంచి హిందూ దేవాలయాల భూములను ప్రజలకు పంచినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ భూములు ఎందుకు పంచలేదు హిందువులపై కాంగ్రెస్ పార్టీ వివక్ష ఎందుకు చూపింది అదేవిధంగా" సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు" ఎందుకు ఏర్పాటు చేయలేదు 2012 నుంచి 2024 వరకు అల్లర్లను వ్యాప్తి చేశారనే ఆరోపణలపై జైలులో ఉన్న ముస్లింలను విడుదల చేయాలి. అనడం అల్లర్లు చేసినటువంటిని ముస్లింలను విడుదల చేయాలి ఇలాంటి డిమాండ్లు పెడుతున్నారుఇండి కూటమి ప్రభుత్వం ఏర్పడితే మహారాష్ట్రలోని మసీదుల ఇమామ్‌లు, మౌలానాలకు ప్రతినెలా రూ.15వేలు ఇస్తామని హామీ ఇవ్వడం మహారాష్ట్రలో ఇండి అలయన్స్ మిత్రపక్షాలు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇండికూటమిభాగస్వాములు మహారాష్ట్రలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు %=ూ% ని నిషేధించాలి అనడం అనుక్షణం దేశం కోసం పనిచేసే ఆర్ఎస్ఎస్ సంస్థ నిషేధించాలి అంట నానా పటోలే, ఉద్ధవ్‌జీ థాకరే మరియు శరద్ పవార్ కి చెందిన ఇండియా అలయన్స్ హామీ పత్రాన్ని ఇవ్వాలి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల 2024 ఇండి కూటమికి ప్రచారం చేయడానికి 48 జిల్లాల్లోని ఆల్ ఇండియా ఉలేమా బోర్డుకు అవసరమైన ఏర్పాట్లు, సహాయం అందించాలి.దీనిపై మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సానుకూలంగా స్పందించి తాము ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఈ డిమాండ్స్ అన్నిటినీ నెరవేరుస్తామని లెటర్ ద్వారా ఉలేమా బోర్డు కి తెలియచేసింది.మహారాష్ట్రలో సెక్యూలరిజం బలపరచడానికి సెక్యూలర్ కాంగ్రెస్ ఆ విధంగా ముందుకు పోవడానికి నిర్ణయించింది అన్న మాట దీన్నిబట్టి అర్థమైంది ఏమిటంటే సేక్యులరిజం పేరిట కాంగ్రెస్ పార్టీ హిందువుల నాశనాన్ని కోరుకుంటుంది ఎంతవరకు సమాజసం హిందూ బంధువులారా ఆలోచించండి

# చౌదర్పల్లి గ్రామంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే



వంగూర్ నవంబర్ 12 (నిజం చెపుతాం) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలంలోని చౌదర్పల్లి గ్రామంలో మంగళవార%శీ% ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్, ఉపాధ్యాయురాలు అయేషా సిద్ధంక ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కుటుంబ సర్వే చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వారికి సహకరించి కుటుంబ నమోదు వివరాలను వారికి వివరించారు.

# నక్షల్స్ ప్రభావిత ప్రాంతాలలో అప్రమత్తం గా ఉండాలి

**- వరంగల్ మల్టీజోన్ -1ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్ అక్స్మిక తనిఖీ**

**- ఏజెన్సీలో కమ్యూనిటీ పోలిసింగ్ ను ప్రోత్సాహిం చాలని సూచన**



పినపాక నవంబర్ 12(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్ పరిసరాలు ఆహ్లాదకరంగా ఉన్నాయని కితాబు స్థానిక పోలీస్ అధికారులకు అభినందనలు నక్షల్స్ ప్రభావిత ప్రాంతాలలో అప్రమత్తం గా ఉండాలని గోదావరి తీర ప్రాంతాలలో మరింత నిఘా పెంచాలని ఏజెన్సీ ప్రాంతాల పోలీస్ స్టేషన్ పరిధిలో కమ్యూనిటీ పోలిసింగ్ ను ప్రోత్సాహించాలని వరంగల్ మల్టీ జోన్ వన్ చంద్రశేఖర్ రెడ్డిసూచించారు సోమవారంఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్ అక్స్మిక తనిఖీ నిర్వహించిన ఆయన పోలీస్ అధికారులకు పలు సూచనలు సేసినారు ఈ సందర్బంగా నూతన పోలీస్ స్టేషన్ ను పరిశీలన సేసినారు పోలీస్ స్టేషన్ పరిసరాల ను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దిన సిఐ వెంకటేశ్వర్లు ఎస్ఐ రాజ్ కుమార్ లను ఐ జి చెంద్రశేఖర్ రెడ్డి అభినందనలు తెలిపారు కమ్యూనిటీ పోలిసింగ్ ని ప్రోత్సాహస్తూ ఏజెన్సీ ప్రాంతంగ్రామాలలో యువత ను అసంఘిక కార్యక్రమం లలోకి వెళ్లకుండా గ్రామాల యువత అభిరుచిల మేర విద్యా ఉపాధి మార్గాల వైపు నడిపించాలని సూచించారు ఈ కార్యక్రమం లో పోలీస్ స్టేషన్ సిఐ వెంకటేశ్వర్లు ఎస్ఐ రాజ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థులు చదువు తో పాటు క్రీడల్లో రాణించాలి ఎంఈఓ



పినపాక నవంబర్ 12(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం విద్యార్థులు చదువుతూపాటు క్రీడల్లో సైతం ఉన్నంతగా రాణించాలని పినపాక మండల ఎంఈఓ కే నాగయ్య సూచించారు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏడూళ్ల బయ్యారం సేయింట్ మేరీష్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల లో సోమవారం నిర్వహించిన క్రీడాపోటి లను సోమవారం ఆయన ప్రారంభించారు విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ రజిత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ఎల్గోయి గ్రామం లో ఉచిత పశు వైద్య శిభిరం



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతి నిధి నవంబర్ 12( నిజం చెపుతాం )నారాయణ ఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం ఎల్గోయి గ్రామం లో మంగళవారం నాడు జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిభిరం నిర్వహించడం జరిగిందని గోపాల మిత్ర సూపర్ వైజర్ ఏ తుక్కా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పశు వైద్యులు డా ఎన్ నేతాజీ పాల్గొని పశువులకు గర్భస్థ పరీక్షలు. సాధారణ పరీక్షలు చేశి తగిన మందులు అందజేశారు. మరియు నేటి సమాజంలో కల్తీ వస్తువులు. పాలు వాడకం పై రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో లో 12 పశువులకు గర్భస్థ పరీక్షలు.8 పశు వులకు సాధారణ చికిత్సలు 2 పశువుల కు గర్భాధారణ టీకాలు.23 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది అని తుక్కా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో డా నేతాజీ.మాజీ సర్పంచ్ విట్టల్ రావ్. గోపాల మిత్రలు సంతోష్. నారాయణ. మల్లేశం.గుండప్ప. ఓ ఏస్ షకిల్. సంగమేష్. పాడి రైతులు పాల్గొన్నారు.

# టి.జి.ఓ.జిల్లా జాయింట్ సెక్రెటరీగా.. ఎన్. నరేంద్ర




చర్ల నవంబర్ 12 (నిజం న్యూస్) తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం టీజీవో సెక్రెటరీగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ నరేంద్ర ఎన్నిక పట్ల మంగళవారం స్థానిక కళాశాలలో ఘనంగా సన్మానం చేశారు . ఎన్నికైన సందర్భంగా ప్రిన్సిపల్ నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గెజిటెడ్ అధికారుల సమస్యలన్నిటిని పరిష్కరించడంలో నేను జిల్లా నాయకులందరూ కలిసికట్టుగా పనిచేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా టిజిఇజెఏసి సెక్రటరీ జనరల్ టీజీవో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఏలూరు శ్రీనివాసరావు తో పాటు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు. సిబ్బంది. పాల్గొన్నారు .

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసినఎమ్మెల్యేపాయం వెంకటేశ్వర్లు



పినపాక నవంబర్ 12(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏ దూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు పినపాక మండలానికి చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం ఏడుగురు లబ్ధిదారులకు రూ. 3.25 లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నిరుపేదల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతర కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం నవంబర్ 12 (నిజం చెపుతాం న్యూస్) బిచ్కుంద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండలంలోని 42 బూతులలో క్రియాశీలక సభ్యత్వం జరగాలని ప్రతి ఒక్కరికి క్రియాశీల సభ్యత్వం ఉండాలంటే 100 మెంబర్షిప్ చేయాలని చెప్పడం జరిగింది మహిళలైతే 25 మెంబర్షిప్ చేయాలని చెప్పడం జరిగింది వచ్చే స్థానిక సంస్థల ఎలక్షన్లలో ఈ క్రియాశీలక సభ్యులే పోటీ చేయడానికి అర్హులని పార్టీ బాధ్యతలకు కూడా వారే అర్హులని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమానికి బిచ్కుందకు ముఖ్య అతిథిగా కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కుమారి అరుణాతర గారు కామారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ రామ్ సెట్ గారు, బీజేవైఎం జిల్లా సెక్రెటరీ చెట్పల్లి విష్ణు, బిచ్కుంద మండల అధ్యక్షులు మల్లికార్జున దేశాయ్, బిచ్కుంద మండలం జనరల్ సెక్రెటరీ జాదోవ్ పండరి, బీజేవైఎం మండల అధ్యక్షులు బుడాల గంగారాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లు దేశయి, చిన్న దేవాడ గణపతి, నవీన్ రెడ్డి, ధనుర్ విఠల్ , జ్ఞానేశ్వర్,తదితరులు పాల్గొన్నారులి

# రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో స్కూల్ బెంచీలు పంపిణీ




భద్రాచలం నవంబర్ 12 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: భద్రాచల పట్టణంలో నన్నపనేని మోహన్ హైస్కూల్ నందు రోటరీ క్లబ్ ఆఫ్ కోకాపేట్ ఏకం మరియు రోటరీ క్లబ్ భద్రాచలం సంయుక్తంగా నూజివీడు సీడ్స్ వారి ఆర్థిక సౌజన్యంతో స్కూలు విద్యార్థులకు సుమారు 2,50,000/- విలువచేసే స్కూల్ బెంచీలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ముఖ్యఅతిథిగా హాజరవడం జరిగింది విశిష్ట అతిథిగా ఎంఈఓ రమాదేవి స్కూల్ హెడ్మాస్టర్ పులిపాటి రామకృష్ణ అదేవిధంగా నూజివీడు సీడ్స్ సేల్స్ హెడ్ కృష్ణ కిలారుహాజరయ్యారు.రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షుడు దార బాలాజీ మాట్లాడుతూ భద్రాచలం రోటరీ క్లబ్ మరియు రోటరీ క్లబ్ ఆఫ్ కోకాపేట్ ఏకం వారు సంయుక్తంగా ఈ కార్యక్రమం చేయటం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి విద్యాసాగర్, కోశాధికారి శ్రీనివాస్, పూర్వ అధ్యక్షులు ప్రభాకర్ గుప్త ,రఫీ, మధుసూదన్ రావు, నాగేశ్వర రావు ,వీరయ్య, చైతన్య రెడ్డి ,వైస్ ప్రెసిడెంట్ అజీమ్,సభ్యులు చలపతి, శ్రీధర్ రెడ్డి,,బందు నరసింహ రావు, ఎల్. వెంకటేశ్వర్లు, రామకృష్ణ ,ఇన్నర్ విల్ సభ్యులు దారా నలిని నూకల రజని అదేవిధంగా స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- నిరసన తెలియజేసిన పినపాక తహశీల్దార్ కార్యాలయం అధికారులు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: నవంబర్ 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక, మండలం వికారాబాద్ జిల్లా,దుద్యాల మండలం ,లగచర్ల గ్రామంలో ఔషధ పరిశ్రమల ఏర్పాటుకు స్థలసేకరణ నిమిత్తం వెళ్ళిన ఆ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పై లగచర్ల గ్రామస్తులు దాడి చేయడం బాధాకరమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని పినపాక తహశీల్దార్ కార్యాలయం అధికారులు, సిబ్బంది అన్నారు.ఈ దాడికి నిరసనగా మంగళవారం పినపాక మండల తహశీల్దార్ కార్యాలయ ఉద్యోగులంతా నల్లబ్యాడ్జీలు ధరించి విధులలో పాల్గొన్నారు. ఈ నిరసనలో తహశీల్దార్ అద్దంకి నరేష్, డిప్యూటీ తహశీల్దార్ సమ్మయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, సీనియర్ అసిస్టెంట్ రమేష్,సర్వేయర్ నరేష్, సురేష్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ విద్యారత్న అవార్డు గ్రహీతకు సన్మానం



నవంబర్ 12 బుగ్గారం (నిజం చెప్తాం) బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకుడు సీగిరి ఆంజిత్ కుమార్ ఆధ్వర్యంలో బుగ్గారం మండల కేంద్రానికి చెందిన శ్రీ గ్లోబల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ నక్కరాజుకి విద్యారంగంలో చేసిన కృషికి గాను అందరి టీవీ వారు కాకతీయ మహానంది జాతీయ విద్యారత్న సేవారత్న అవార్డుల పేరున ప్రకటించిన అవార్డులలో ఇటీవలే జాతీయ విద్యా రత్న అవార్డు, ఆధ్యాత్మిక క్రమంలో చేసిన సేవగాను సేవారత్న వరించింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సిగిరి అంజిత్ కుమార్ మంగళవారం రోజు కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానించి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దూడకిరణ్, దూడ నరేందర్, షోకేస్, ప్రశాంత్ వీరితోపాటు బిజెపి నాయకులు సుంకం ప్రశాంత్. బిఆర్ఎస్ నాయకులు చింతపండు హరీష్. తదితరులు పాల్గొన్నారు.

# గీదా కోదండ రామయ్య పై.. క్రిమినల్ కేసులు నమోదు చేయాలి..

**- జేఏసీ చైర్మన్.. పాయం..**



చర్ల నవంబర్ 12 (నిజం న్యూస్ )గత 25 సంవత్సరాలుగా ఎస్టీ బోగస్ కుల దృవీకరణ పత్రంతో లబ్ధి పొందిన గీదా కోదండ రామయ్య పై ప్రభుత్వం చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సిందే. (జెఎసి) చైర్మన్ పాయం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుమంగళవారం నాడు చర్ల మండల కేంద్రం భద్రాద్రి డిగ్రీ కళాశాలలో ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ సభ్యుల సమావేశం జరిగినది సమావేశంలో జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ మాట్లాడుతూ చర్ల మండల కేంద్రానికి చెందిన గీద కోదండ రామయ్య 1988 సంవత్సరంలో స్కూల్ రికార్డును టాపరింగ్ చేసి ఎస్ టి గా నమోదు చేయించి మూడుసార్లు సర్పంచ్ గా రెండుసార్లు ఎంపీపీగా ఎన్నికై ప్రభుత్వాలను మోసం చేస్తూ పదవిని అడ్డుపెట్టుకొని అనేక రాజకీయ పదవులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందుతూ రాజా లాగా రాజభోగాలు అనుభవించిన సదరు వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదు డిమాండ్ చేశారు షెడ్యూల్ ప్రాంతాలలో విచ్చలవిడిగా రెవెన్యూ అధికారులు కొంతమంది గిరిజ నేతరులకు ఎస్టీ బోగస్ సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్నారని అన్నారు హెల్త్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లో కూడా బోగస్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు అనుభవిస్తున్న వారు పై కూడా చర్యలు తీసుకోవాలని అన్నారు కార్యక్రమంలో నాయక పోడు సేవా సమితి సంఘం రాష్ట్ర కార్యదర్శి పున్నం రామకృష్ణ సీనియర్ ఆదివాసి నాయకులు మాజీ ఎంపీపీ గొంది ముయ్యన్న. సీనియర్ ఆదివాసి కుల పెద్ద సున్నం సుబ్బయ్య తుడుందెబ్బ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాటి లక్ష్మణరావు. ఆదివాసి గిరిజన విద్యార్థి జేఏసీ రాష్ట్ర నాయకులు ఈర్ప ప్రకాష్ నీలం రమణయ్య పూజారి ఆదినారాయణ కుల పెద్ద పూజారి కొండబాబు జిఎస్ పి వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ గొంది లీలా ప్రసాద్ యాక న బ్రోరసింహారావు పాయం సన్యాసి తోలం రామకృష్ణ. ఇ ఇర్ప శరత్,కోరం. బిట్టు, కణితి. భానుప్రకష్, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# సర్వే ను సమీక్షించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: నవంబర్ 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పర్యటనలో భాగంగా భూపాలపట్నంలో సామాజిక,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ,కుల, కుటుంబ ఇంటింటా సర్వే ను సమీక్షించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేకు ప్రతి ఒక్కరు కూడా సర్వే చేసే అధికారులకు సహకరించి మీ యొక్క పూర్తి వివరాలను అధికారులకు తెలియజేయాలని ఈ యొక్క సర్వే ప్రతి ఒక్క కుటుంబంలో జరుగుతుందని ప్రతి ఒక్కరు సర్వే జరిగే సమయంలో ఇంటి యజమాని పూర్తి కుటుంబ వివరాలను తెలియజేయాలని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుఈ యొక్క కార్యక్రమానికి పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్ ఎంపీడీవో రాఘవరపు రామకృష్ణ పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిశాల రామనాథం కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కుటుంబ సర్వేలో అవగాహన లేకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం



**- అధికారుల అవగాహన లోపం వల్ల లబోదిబోమంటున్న తెలంగాణ కుటుంబాలు.**

**- బే షరతుగా అందరికీ కుటుంబ సర్వే చేపట్టాలి బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్**

భద్రాచలం నవంబర్ 12 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వే అధికారుల అవగాహన లేని నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.బే షరతుగా ప్రజలందరికీ కుటుంబ సర్వే చేయాలని భద్రాచలం మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ డిమాండ్ చేశారు భద్రాచలం పట్టణం జగదీష్ కాలనీ 19 వార్డులో గత 40 సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో ఉన్నప్పటికీ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత అన్ని పథకాలు .అన్ని రకాల కార్డులు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు. తెలంగాణలో ఉన్నప్పటికీ తెలంగాణ ఆరోగ్యశ్రీ కార్డులు. తెలంగాణలో ఓటరు గా ఉన్న తెలంగాణలో గృహ జ్యోతి పథకం అమలు అవుతున్నప్పటికీ వీరు తెలంగాణ వాళ్లు కాదు అనే ఉద్దేశంతో అధికారులు ఆంధ్ర వారిగా చిత్రీకరించి కుటుంబ సర్వే చేయకపోవడం వల్ల ప్రజలు మానసిక ఆందోళనకు గురవుతున్నారని. అదేవిధంగా అప్పటి అధికారులు అట్టి కుటుంబాల ఇంటి వెనక కాలువ తవ్వి అట్టి కాలువ గట్టు నుంచి ఆంధ్ర అని అప్పటి అధికారులు గుర్తించి.వీరు తెలంగాణ వారని ఆంధ్ర అధికారులుచెప్పడం జరిగిందని. ఇప్పుడు తెలంగాణ అధికారులు వీరు ఆంధ్రా వారు అని చెప్పటం వల్ల ప్రజలు ఏమి చేయాలో దిక్కు తోచని స్థితి లో ఉన్నారని తక్షణం అధికారులు ఆలోచించి వాటిని న్యాయం చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీగా వారికి ప్రజల పక్షాన ఆందోళనకు సిద్ధమవుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ 19 వ వార్డు నాయకులు రాజుదేవర నాగరాజు. గుంజ ఏడుకొండలు. బత్తుల నరసింహులు. మండల నాయకులు అయినాల రామకృష్ణ. కాలనీవాసులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియా సింగరేణి హాస్పిటల్ లో ప్రసూతి వైద్య నిపుణులు రాలిని వెంటనే నియమించాలి

**- కొత్తగూడెంలో సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ పి. సుజాత కి వినతి పత్రం అందజేత**




భద్రాచలం నవంబర్ 12( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మణుగూరు సామాజిక సేవకులు కర్నే బాబురావు మణుగూరు ఏరియా సింగరేణి హాస్పిటల్ లో ప్రసూతి వైద్య నిపుణులు రాలిని వెంటనే నియమించాలని కోరుతూ మంగళవారం కొత్తగూడెంలో సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సి ఎం ఓ)పి. సుజాత కి వినతి పత్రం అందజేసినట్లు మణుగూరు సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా హాస్పిటల్లో ప్రసూతి వైద్య నిపుణులు లేకపోవడంతో గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడుతున్నారన్నారు. అత్యవసర పరిస్థితులలో అంబులెన్స్ లో కొత్తగూడెం తరలించాలంటే ఎంతటి ఇబ్బందో పేషెంట్ కి కూడా ఎంతటి ఇబ్బందో ఒక మహిళగా తమరికి తెలియంది కాదన్నారు. సింగరేణిలో నూతన నియామకాల నేపథ్యంలో అనేకమంది యువతి, యువకులు ఉద్యోగులుగా రావటం ప్రసూతి వైద్య నిపుణురాలి అవసరం కూడా ఎంతైనా ఉందన్నారు.దయచేసి వెంటనే మణుగూరులో ప్రసూతి వైద్య నిపుణురాలిని (గైనిక్) నియామక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను, అదేవిధంగా చలికాలం గుండెకు సంబంధించి వ్యాధులు తమ ప్రతాపం చూపించే సమయం గత అనుభవాలు కూడా దయచేసి కార్మికుల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు ముందస్తు వ్యాధి నిర్ధారణ చర్యలు కూడా చేపట్టాలని కోరినట్లు ఆయన తెలిపారు మేడం సానుకూలంగా స్పందించారని బుధవారం నుండి మణుగూరులో ప్రసూతి వైద్య నిపుణురాలు అందుబాటులో ఉంటుందని మేడం హామీ ఇచ్చినట్లు ఆయన విలేకరులకు తెలిపారు.

# ప్రతి మనిషిలో ప్రతిభను బయటకు తీసేదే జీనియస్ -4: ప్రసాద్



బోనకల్ నవంబర్ 12 నిజం చెపుతాం : ప్రతి మనిషిలో ఏదో ఒక రకమైన ప్రతిభ కలిగి ఉంటాం. కానీ ఆ ప్రతిభను బయటికి తీసే అవకాశం లేక చాలామంది ఎదురుచూస్తూ ఉంటారు. అలా ప్రతిభ కలిగి అవకాశం కోసం ఎదురుచూస్తున్నవారికి జీనియస్ ఫోర్ గొప్ప అవకాశం అని సహజ నేచురల్స్ అధినేత గుత్తా ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం బోనకల్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 100 రూపాయల సభ్యత్వంతో జీనియస్ -4 సభ్యులుగా చేరి తమ ప్రతిభను పరీక్షించుకోవాలని, దీనికి వయసుతో సంబంధం లేదని, అన్నారు. జీనియస్ 4 అధ్యక్షుడు పల్లా కొండలరావు మాట్లాడుతూ గతంలో జరిగిన జీనియస్ వన్ జీనియస్2 జీనియస్ -3 లా కాకుండా సరికొత్తగా తో దీన్ని ప్రవేశపెట్టామని, గతంలో బోనకల్ మండల కు పరిమితమైన ఈ కార్యక్రమం ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా జరుగుతుందని రాబోయే రోజుల్లో దీన్ని మరింత విస్తృతంగా రాష్ట్రవ్యాప్తంగా కూడా విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె ప్రపంచం ఫౌండేషన్ కార్యదర్శి పల్లె ప్రపంచం ఫౌండేషన్ కార్యదర్శి బోయినపల్లి అంజయ్య , ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేలాద్రి కార్యదర్శి గౌతమ్ ప్రెస్ క్లబ్ సభ్యులు మంద సత్యానందం ఎస్కే బడే ఎస్కే బాజీ షరీఫ్,మాగి ముఖేష్ ,నాగటి రాజశేఖర్ ,షేక్ పెంటు ,తగరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిపట్టాల హామీ ఏమైంది!!??

**- డీడీలు కట్టిన వారు నష్టపోవాల్సిందేనా!!??**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



భద్రాచలం నవంబర్ 12 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జీ.ఓ.నెం 76 ద్వారా ఇంటి పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికీ ఎన్నికల సమయంలో ఇంటి పట్టాలు ఇస్తానని ఎంఎల్ఏ ఇచ్చిన హామీ ఏమైందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రశ్నించారు??.మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలో ఎన్నో ఏళ్ళుగా నివాసముంటున్న వారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం జీ.ఓ.76 ప్రవేశ పెట్టగా సుమారు 2 వేల మందికి పైగా దరఖాస్తులు చేసుకున్నారని దరఖాస్తుతో పాటు డబ్బులు కూడా కట్టారని ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే పట్టాల పంపిణీ ప్రక్రియను నిలిపివేశారని ఎన్నికలు జరిగి 11 నెలలు దాటినా నేటికీ పట్టాల పంపిణీ ప్రక్రియ ప్రారంభికపోవడంతో ఇల్లులు కొనుగోలు,అమ్మకాలు జరగక ప్రజలు ఆర్థికంగా నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి,వంగా రవిశంకర్,పోలే కనకరాజు,ఇసం మురళి తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ మున్సిపాలిటీ 25వ వార్డులో సామాజిక సర్వేలో పాల్గొన్న ఆర్డీవో



హుజూర్ నగర్ నవంబర్ 12 నిజం చెపుతాం సామాజిక సాధికారత కోసం ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా హుజూర్ నగర్ మున్సిపాలిటీలో 25వ వార్డు నందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ రజాక్ బాబా ఇంటి వివరాల సేకరణతో ఇన్విజిలేటర్ అన్నపూర్ణ మంగళవారం ఇంటింటి సర్వేలో కుటుంబాల వివరాలను నమోదు చేశారు ఈ సర్వేలో హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, స్థానిక ఎమ్మార్వో నాగార్జున రెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రచయిత్రి మొల్లమాంబ విగ్రహ ఏర్పాటు అధికారులు సహకరించాలి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 12(నిజం చెపుతాం) భువనగిరి పట్టణ కేంద్రంలో నిరసన తెలిపిన కుమ్మరి సంఘం నాయకులు భువనగిరి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని హాలియా మున్సిపాలిటీలో కుమ్మరి సంఘం ఆరాధ్య దైవంగా కొలుచుకునే శ్రీ మల్లమాంబ రచయిత్రి విగ్రహాన్ని అడ్డుకున్న సంఘటన కు నిరసనగా యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఇచ్చిన పిలుపులో భాగంగా అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కుమ్మర సంఘం నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తాడూరి బిక్షపతి మాట్లాడుతూ...హాలియా మున్సిపాలిటీ పరిధిలో కుమ్మరి సంఘం ఆరాధ్య దైవం శ్రీ మొల్లమాంబ విగ్రహం ఏర్పాటుకు స్థానిక అధికారులు అడ్డుకున్నందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కుమ్మర సంఘం నాయకులు పెద్ద ఎత్తున నిరసన ధర్నాలు చేపట్టారు. ఈ సంఘటన స్థానిక ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించినట్లు వారికి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు సాహిత్యానికి శ్రీమొల్లా చేసిన కృషి ఎనలేనిదని,పద్మభూషణ్,కళా ప్రపూర్ణ,సాహిత్య అకాడమీ అవార్డు ప్రభుత్వం ప్రకటించిన గొప్ప రచయిత్రి అన్నారు.రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగు భాష లోకి చదువుకునే విధంగా అనువదించిన మహాకవిత్రి విగ్రహం ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.50 శాతం బిసి రిజర్వేషన్లు కల్పించే మన సీఎం రేవంత్ రెడ్డి బీసీ కులానికి చెందిన రచయిత్రి మొలమమ్మ విగ్రహం కూల్చివేతకు ఒక్క నాయకుడు కూడా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విగ్రహం ఏర్పాటుకు అధికారులు అనుమతులు ఇవ్వాలని లేని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా కుమ్మర సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి చేయడానికి వెనుకాడేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కుమ్మరి సంఘం అధ్యక్షులు తాడురు అంజయ్య,సంఘం ప్రధాన కార్యదర్శి బాల శంకర్,తాడురు కుమార్, చిన్నగారి బాల సత్తయ్య, ఆంజనేయులు,చిన్నగారి నరసింహ,తాడురు బాల మల్లేష్,మల్లికార్జున్, చిన్నగారి బలరాం, మరికొండ కృష్ణ,పద్మ, మరికొండ వినోద, తాడూరు సరిత,పూజ, కలమ్మ,కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 15వ తేది నుండి డిసెంబర్ 5వ తేది వరకు ఇంటింటికి సిపిఎం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 12(నిజం చెపుతాం)భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభ సందర్భంగా నవంబర్ 15 నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ తెలిపారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవనంలో జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ...యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజలు ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు సక్రమంగా అందక అనేక ఇబ్బందులు పడుతున్నారు,చిన్న నీటి ప్రాజెక్టులు ఇప్పటివరకు పూర్తికాలేదు,ఒకవైపు మూసి మరోవైపు పరిశ్రమల కాలుష్యం జిల్లాను పట్టిపీడిస్తోంది, మెరుగైన విద్యా వైద్యం అందడం లేదు,పనిచేసే కార్మికులకు కనీస వేతనం రావడం లేదు. చేతివృత్తుదారులు వ్యవసాయ కూలీలు రైతులు అనేక రకాల ఇబ్బందులతో జీవనాన్ని సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు చౌటుప్పల పట్టణ కేంద్రంలో డిసెంబర్ 15, 16,17 తేదీలలో జరుగుతున్న సందర్భంగా నవంబర్ 15 నుండి డిసెంబర్ 5 వరకు సిపిఎం నాయకత్వం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలకు ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అధ్యయనం చేసి, ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలిస్తూ,ప్రజల వద్దకే నేరుగా వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని భవిష్యత్తులో చేయబోయే పోరాటాలకు శ్రీకారం చుట్టడం కోసం ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు అన్నారు.అదేవిధంగా ప్రజల ఓట్లతో గెలిచిన పాలకులు ప్రజాప్రయోజనాన్ని పక్కకు పెట్టి పరిపాలిస్తున్నారని వారు అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై కనీసం చిత్తశుద్ధి లేకుండా పరిపాలన సాగిస్తుందని. అనేక రూపాలలో ప్రజల మీద పరోక్ష దాడిని చేస్తుందని,నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు వేసే కుట్ర బిజెపి చేస్తుందని వారు అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో చారిత్రాత్మకంగా నిర్వహించే సిపిఎం జిల్లా మూడవ మహాసభల సందర్భంగా జరుగు ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజలు మేధావులు పెద్దలు కార్మికులు ప్రజాతంత్ర వాదులు ప్రజాసంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ ఇంటింటికి సిపిఎం ను ఆదరించాలని వారు తెలిపారు. వీరితోపాటు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు,మాటూరు బాలరాజు,దోనూరు నర్సిరెడ్డి,కల్లూరి మల్లేశం,దాసరి పాండు,జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి,మద్దెల రాజయ్య,గంగాదేవి సైదులు,బండారు నరసింహ,బొల్లు యాదగిరి,బబ్బూరు పోశెట్టి,మాయ కృష్ణ, ఎంఎ ఇక్బాల్,దొడ యాదిరెడ్డి,బూరుగు కృష్ణారెడ్డి,ఎండి.పాషా, గుండు వెంకట్నర్సు, గుంటోజు శ్రీనివాసాచారి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, ర్యాకల శ్రీశైలం,పోతరాజు జహంగీర్,గాడి శ్రీనివాస్, సత్యనారాయణ,గోశిక కర్ణకర్,గడ్డం వెంకటేష్, ముత్యాలు,రాజు,శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ బాల్ నందు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ద్వితీయ స్థానం కైవసం చేసుకున్న



మణుగూరు భద్రాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ జట్టు క్రీడాకారులను అభినందించిన బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న సి ఈ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి : నవంబర్ 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం జెన్కో ఇంటర్ ప్రాజెక్ట్ కబడ్డీ, ఫుట్ బాల్ టోర్నమెంట్స్ కేటీపీఎస్ 5 స్టేజ్ పాల్వంచ వారు నిర్వహించగా జెన్కో లోని వివిధ ప్రాజెక్ట్ ల జట్లు పాల్గొనగా భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ జట్టు ఫుట్ బాల్ నందు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ద్వితీయ స్థానం కైవసం చేసుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా క్రీడాకారులను బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న సి.ఈ కార్యాలయంలో అభినందించారు.. సి.ఈ మాట్లాడుతూ క్రీడాకారులను మన సంస్థ ఎల్లవేళలా ప్రోత్సాహిస్తుందని వారి కోసం అన్ని హంగులతో క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తుందని ఉద్యోగుల సంక్షేమం మొదటి ప్రాధాన్యత గా ఉంటుందని తెలిపారు.. అలాగే ఉద్యోగులు కూడా సంస్థ అభివృద్ధి కోసం విధులను సక్రమంగా క్రమశిక్షణ , అంకిత భావంతో నిరవర్తిచాలని సంస్థ అభివృద్దే మన అందరి అభివృద్ధి అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో డి ఈ టెక్ సత్యనారాయణ మూర్తి, స్పోర్ట్స్ సెక్రటరీ కల్తీ నర్సింహారావు , జట్టు సభ్యులు డి. రమేష్ కెప్టెన్, పి.రవితేజ, యం. నాగేశ్వరరావు, ఆర్. మురళి, జి. విజయ్ రామ్, డి.సురేష్, డి.వెంకటేశ్వర్లు, జి.గని, జి.సంపత్ రెడ్డి,జి.నవీన్ రెడ్డి, పి.రవి కుమార్, సి.హెచ్,ప్రశాంత్,జట్టు మేనేజర్ బి.హేమ్లా, కోశాధికారి సి.హెచ్ సాయి ప్రసాద్, మొదలగువారు పాల్గొన్నారు..

# కోయగూడెం ఉపరితలగనిని సందర్శించిన కోల్ కంట్రోల్ అధికారులు



భద్రాచలం నవంబర్ 12 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:టేకులపల్లి,కోయగూడెం ఉపరితలగనిని మంగళవారం కోల్ కంట్రోల్ అధికారులు డి.వి. సుబ్రహ్మణ్యం, కొత్తగూడెం రీజియన్ సతీష్ బాజ్పేయే, కింగ్షుక్ ముఖర్జీ లు సందర్శించి పరిశీలించారు. కేఓసిలో మూతబడిన గని కార్యకలాపాల యొక్క పురోగతిని తనిఖీ చేసి పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిజిఎం ఫారెస్ట్ ఆదినారాయణ, ప్రాజెక్ట్ అధికారి గోవిందరావు, మేనేజర్ సౌరబ్ సుమన్, ఎన్విరాన్మెంట్ అధికారి ధనుంజయరెడ్డి, ఏరియా అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో జరగబోయే మాల ఉద్యోగస్తులు ఆత్మీయ సమ్మేళన జయప్రదం చేయండి



భద్రాచలం నవంబర్ 12 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కోకన్వీనర్ దాసరి శేఖర్ మాట్లాడుతూ ఈనెల 15వ తారీఖున ఖమ్మంలో జరగబోయే మాల మాల ఉద్యోగస్తులు ఆత్మీయ సమ్మేళన జయప్రదం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న మాల ఉద్యోగస్తులు మాల విద్యార్థులు మాల కార్యకర్తలు అంబేద్కర్ అభిమానులు మాల మాల ఉపకులాలు అందరూ ఐక్యంగా ఉండి సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకించాలని కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే మాల మాదిగల మధ్య చిచ్చు పెడుతున్నారని ఇకనైనా దళితులు కళ్ళు తెరిచి రాజ్యాధికారం సాధించుకునే విధంగా ముందుకు సాగాలని దాసరి శేఖర్ తెలిపారు ఈ కార్యక్రమంలో దేవరాజ్ కాపుల సూరి సువర్ణ రాజు శ్రీను కుమార్ రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జనంపల్లి గ్రామంలో వరుస దొంగతనాలు



రామన్నపేట నవంబర్ 12 (నిజం చెపుతాం) మండలంలోని జనంపల్లి గ్రామంలో వరుస దొంగతనాలతో గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు అందుబాటులో ఉన్నా కూడా పది రోజుల క్రితం కోనేటి యాదయ్యకు చెందిన నాలుగు మేకలను గుర్తు తెలియని నిందితులు ఎత్తుకొని వెళ్లారు. ఈ విషయంపై రామన్నపేట ఎస్సై మల్లయ్య ఆధ్వర్యంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ సంఘటన గ్రామ ప్రజలు మరువక ముందే సోమవారం రోజు రాత్రి నక్కచిన్న రుక్కయ్య బావి వద్ద గల స్థానిక రైతులకు చెందిన రన్నింగ్ ట్రాన్స్ ఫార్మర్ కు కరెంటు వైర్ కట్ చేసి బుడ్లను పగలగొట్టి అందులోని కాపర్ వైరును తీసుకొని పారిపోయారు. ఈ విధంగా గ్రామంలో వరుస దొంగతనాలు జరగడంతో పోలీసుల నిఘా పెంచి దొంగల బారి నుండి రక్షించాలని గ్రామ ప్రజలు పోలీసులను వేడుకుంటున్నారు.